
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 330, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 05 - మార్చి - 2026 , వెల రూ.5/-

## హైదరాబాద్ బాచుపల్లిలో భారీ అగ్నిప్రమాదం ..

### 5 కోట్ల ఆస్తి నష్టం




- 20కి పైగా ఫర్నిచర్ దుకాణాలు పూర్తిగా దగ్ధం
- గ్యాస్ సిలిండర్లు పేలడంతో పెరిగిన మంటల తీవ్రత
- షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా




## వర్సిటీల్లో 3,371 పోస్టుల భర్తీ..

## 3 నెలల్లో పూర్తి చేస్తాం: మంత్రి లోకేశ్

- విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- వచ్చే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన నియామకాలు పూర్తి చేస్తామన్న మంత్రి లోకేశ్
- గత నోటిఫికేషన్లలోని న్యాయపరమైన చిక్కుల కారణంగా ప్రక్రియ ఆలస్యం
- త్వరలో కొత్త నోటిఫికేషన్ జారీ చేయనున్న కూటమి ప్రభుత్వం

2లో

# డిజిటల్ జనగణనకు తెలంగాణ సిద్ధం..

## తెలంగాణలో జనగణన తొలి దశకు రంగం సిద్ధం

- ★ మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల వివరాల సేకరణ
- ★ దేశంలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో లెక్కింపు
- ★ సొంతంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్
- ★ ఏ ఒక్క ఇల్లు వదలకుండా పక్కాగా లెక్కించాలని అధికారులకు ఆదేశాలు



హైదరాబాద్: దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ జనాభా గణన (జనగణన) ప్రక్రియలో భాగంగా తెలంగాణలో తొలి దశ పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర కట్టడాల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల మిగతా.. 2లో






## పెవిలియన్ గ్రౌండ్లో ఘనంగా ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో టిఆర్ ఆర్ ఆర్థో ఆక్సిడెంట్ కేర్, పలు సంస్థల సౌజన్యంతో ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది యువతి, యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షగా నిలిచిన జబర్దస్త్ టీం తో ఉత్సవ సంబరాలను ఆటపాటలతో తీరొక్క రంగులతో రంగుల మయమై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు. ఈ రంగోత్సవ్ హోలీ మేళాలో ముఖ్యఅతిథిగా బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వారు సైతం యువతకేరింతల నడుమ తాను సైతం నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హోలీ రంగులు, ప్రేమ, ఆనందాల పండుగని, ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందని, ఈ పండుగలో ప్రజలు





ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు కుల మతాలకతీతంగా భేదాభిప్రాయాలను మరిచి స్నేహంతో సంబరాలు చేసుకుంటారని కొనియాడారు . ఈ హోలీ పండగ మన జీవితాల్లో కూడా సంతోషాలను రంగులను నింపాలని ఆశిస్తూ, రసాయనాలు లేని ప్రకృతి సిద్ధమైన రంగులతో సురక్షితంగా ఆనందంగా హోలీ జరుపుకుందామని పిలుపునిచ్చి ఇంత మంచి ఈవెంట్ మన ఖమ్మంలో నిర్వహించటం చాలా గొప్ప శుభ పరిణామం అని నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జబర్దస్త్ ఫ్రేమ్ తమ డాన్సులతో పాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో యువతీ యువకులకు ఖమ్మం నగర ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్, తోట రమేష్ , కోటయ్య, కిషన్ నాయక్ , మహేష్ రవీందర్, వీరేందర్, మోటే కుమార్, అనేక మంది పుర ప్రముఖులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏలూరి కి ఘన సత్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి శ్రీనివాసరావు కి ఘన సన్మానం జరిగింది. బుధవారం డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఉద్యోగుల పెన్నిధి ఉద్యమాల సారధి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ఏలూరి శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, మాజీ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జైన్ పాల్ లు కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం వారిని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఐక్యంగా ఉండి బాధ్యతగా పనిచేసి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్స్ ల కు ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే నిధులు కాకుండా పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉండి ఈ హెచ్ ఎస్ ద్వారా హాస్పిటల్స్ లలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ప్రతి ఉద్యోగి పెన్షనర్స్ పొందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్స్ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేసి ప్రజలకు సేవ చేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని సూచించారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన

### ఏదులాపురం కౌన్సిలర్ మొర్రిమేకల



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ఏదులాపురం మునిసిపాలిటీ 12వ వార్డ్ కౌన్సిలర్ మొర్రిమేకల సత్యనారాయణ తన సన్నిహితులతో పాటు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. మునిసిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన సత్యనారాయణను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ వద్దిరాజును సత్యనారాయణ కలిసిన సందర్భంగా ఆయన వెంట సన్నిహితులు జిల్లపల్లి ఉపేందర్,బట్టు మధు,గోనె వెంకటనారాయణ (పెద్ద గొల్ల),మొర్రిమేకల రోహిత్, బీఆర్ఎస్ వెంకటగిరి శాఖ కార్యదర్శి గోనె ఉపేందర్, మొర్రిమేకల సాయికృష్ణ,గోనె నిఖిల్ తదితరులు ఉన్నారు.

## వాహనం ఇచ్చిన వ్యక్తి పై కేసు నమోదు

### - చింతకాని ఎస్ ఐ వీరేందర్

ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండలంలో ఈనెల ఒకటో తారీకు నాడు జరిగిన రెండు ట్రాక్టర్ల యాక్సిడెంట్ కు సంబంధించి అందులో బోనకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన శ్రీరామ నాగయ్య అనే వ్యక్తి చనిపోవడం జరిగింది. అందులో ప్రాథమికంగా చనిపోయిన వ్యక్తి వాళ్ళ అమ్మ శ్రీరామ పుల్లమ్మ ఆమె దగ్గర ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా చనిపోయిన వ్యక్తికి 19 సంవత్సరాలు ఉన్నాయని ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి తర్వాత విచారణ చేయగా అతని టెన్త్ క్లాస్ మెమోలో అతనికి 16 సంవత్సరాలుగా ఉన్నందున చనిపోయిన వ్యక్తిని మైనర్ గా గుర్తించి అతను మైనర్ అయినందున అతనికి వాహనం ఇచ్చిన వ్యక్తి పైన కూడా కేసు నమోదు చేయడం జరిగింది అని చింతకాని ఎస్ ఐ వీరేందర్ తెలిపారు.

## అంగడిపేట్ హనుమాన్ ఆలయం వద్ద పులిహోర పంపిణీ





గజ్వేల్ నియోజకవర్గ 04 మార్చ్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ పట్టణంలోని స్థానిక అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాపర్తి అన్నపూర్ణ-శోభ, వైకుంఠం-రాములు దంపతులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ భక్తిభావంతో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛందంగా ప్రసాద వితరణ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ, చాయపత్తి శ్రీనివాస్, కైలాస ప్రశాంత్, జిల్లా రాములు, కాపర్తి వైకుంఠం, కాపర్తి రాములు, దుబాకుంట లచ్చులు మరియు ఇతర ముఖ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తొమ్మిదిన బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నాలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఈ నెల 9న బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ధర్నాలు నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల తొమ్మిదవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దారు, ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య బీసీ నేతలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో బీసీల అభివృద్ధి కొరకు ప్రతి బడ్జెట్లో రూ 20, 000 ల కోట్లు కేటాయిస్తామని ప్రకటించారని ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బీసీల కొరకు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఉన్నందున ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు బడ్జెట్లలో కేవలం రూ 10, 000 కోట్లు మాత్రమే కేటాయించారని అందులో సగం కూడా ఖర్చు చేయలేదని అందువల్ల ఈ బడ్జెట్ లో నైనా 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి బీసీల అభ్యర్థి కొరకు ఖర్చు పెట్టాలని కోరారు . ఎస్సీ సబ్ ప్లాన్ మాదిరిగానే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 21 హామీలు ఇచ్చారని అందులో ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని తక్షణమే అఖిలపక్ష బీసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేసి వారు ఇచ్చిన సూచనలను పాటించి బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ త్వరలో పార్లమెంటులో బీసీల కొరకు ప్రైవేటు బిల్లు ప్రవేశపెడతామని హామీ ఇవ్వాడాన్ని స్వాగతిస్తున్నామని దేశంలో 56 శాతం జనాభా గలిగిన బీసీల గురించి దేశంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో వారికి అండగా నిలిస్తే కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమికి భవిష్యత్తు ఉంటుందని అనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ దశరథ, సహాయ కార్యదర్శి విజయుడు, పల్నాటి యాదయ్య, చింతకింది కుమారస్వామి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ఉన్నారు.

## మినీ వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయండి

### అన్ని వసతులు కలిగిన ప్రదేశం
### చిన్న చిన్న వ్యాయమ పరికరాల అమరిక
### వాకింగ్ ట్రాక్ అభివృద్ధి
### వార్డు ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు మెరుగు
### పరిసరాలు పరిశుభ్రంగా ఉండే అవకాశం
### 31వ వార్డు ప్రజల కోరిక

నేటి శుభోదయ వికారాబాద్ 04మార్చి :వికారాబాద్ పట్టణంలోని 31వ వార్డులో, కే. రాజయ్య ఇంటి వెనుక ఉన్న మున్సిపల్ ఖాళీ ప్రదేశం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై డంపింగ్ యార్డ్‌లా మారిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. ఒకప్పుడు ఈ ప్రదేశం బావిగా





ఉండి, స్థానికులకు తాగునీటి సరఫరా చేసే ముఖ్య కేంద్రంగా ఉపయోగపడేది. కానీ మిషన్ భగీరథ అమలులోకి వచ్చిన తర్వాత ఈ బావి అవసరం లేకుండా పోయింది. దాంతో అది క్రమంగా వాడుకలో లేకుండా వదిలివేయబడింది. అయితే 31వ వార్డు మాజీ కౌన్సిలర్ గాయత్రీ లక్ష్మణ్ ఆ ప్రదేశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధి దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. బావి చుట్టూ పెన్సింగ్ వేయించడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయించడం వంటి పనులు చేపట్టినా, అవి పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందకపోవడంతో ప్రదేశం మళ్లీ ఉపయోగంలోకి రాలేకపోయింది. సరైన నిర్వహణ లేకపోవడం వల్ల గడ్డి పెరిగి, ట్రాక్ వినియోగానికి అనుకూలంగా లేకుండా మారిపోయింది. ప్రస్తుతం ఈ ఖాళీ ప్రదేశం కాలనీవాసుల చేతుల్లో డంపింగ్ యార్డ్‌లా మారుతోంది. చెత్త వేయడం వల్ల అక్కడ అస్వచ్ఛత పెరిగి, దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు పెరిగే ప్రమాదం ఉంది. ఇది పరిసరాల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒకవేళ సమయానికి సరైన చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ఇది పూర్తిస్థాయి చెత్త మైదానంగా మారే ప్రమాదం కూడా కనిపిస్తోంది. ఇక అదే ప్రదేశాన్ని సక్రమంగా అభివృద్ధి చేస్తే మాత్రం 31వ వార్డు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది. బావిని పూర్తిగా మూసివేసి, ఆ ప్రదేశాన్ని మినీ వాకింగ్ పార్క్‌గా మార్చితే, స్థానికులకు ప్రతిరోజూ వ్యాయామం చేయడానికి, నడక కోసం అనుకూల వాతావరణం లభిస్తుంది. వాకింగ్ ట్రాక్‌ను పూర్తిగా అభివృద్ధి చేసి, వ్యాయామ పరికరాలు అమర్చితే యువత నుంచి వృద్ధుల వరకు అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటివరకు వ్యాయామం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ వార్డులోనే ఆరోగ్య సదుపాయం లభిస్తుంది. అదనంగా, పచ్చదనం పెంచడం ద్వారా ఆ ప్రాంత వాతావరణం కూడా మెరుగుపడుతుంది. చిన్నారులకు ఆడుకునే స్థలం, మహిళలకు ఉదయం, సాయంత్రం నడకకు సురక్షిత ప్రదేశం, వృద్ధులకు విశ్రాంతి కోసం కూర్చునే సౌకర్యం కల్పించవచ్చు. ఒక నిర్లక్ష్య ప్రదేశాన్ని ఆరోగ్యకరమైన కమ్యూనిటీ స్పేస్‌గా మార్చే అవకాశమిది. 31వ వార్డు ప్రజల నమ్మకం ఏమిటంటే, ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని ఈ ప్రదేశాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తే, పరిసరాల శుభ్రత మెరుగుపడటమే కాకుండా, వార్డు ప్రజల



ఆరోగ్య అవసరాలు కూడా తీర్చబడతాయి. లేకపోతే, అది మళ్లీ చెత్త మైదానంగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర అభివృద్ధి జరిగితే, ఈ ఖాళీ స్థలం 31వ వార్డుకు ఒక మినీ పార్క్‌గా, ఆరోగ్య కేంద్రంగా మారి, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## చేబర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా పోయిల కనకరాజు ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక





గజ్వేల్ నియోజకవర్గం 26 మార్చి 2026 : నేటి శుభోదయం: సిద్దిపేట జిల్లా : మర్కుక్ మండలం చెబర్తి గ్రామ ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా పోయిల కనకరాజు ఉపాధ్యక్షులుగా తోట బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దేశమైన రమేష్, కార్యదర్శిగా కొంతం కనకయ్య, సంయుక్త కార్యదర్శులుగా గుర్రాల స్వామి, సలహాదారులుగా భీమరి వరదరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన గ్రామ ముదిరాజ్ బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ముదిరాజుల ఐక్యత కు సంఘం అభివృద్ధికి కులస్తుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, పెద్దమ్మతల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో తోట సాయిలు,దేశమైన నర్సింలు, పోయిల మల్లేశం, పోయిల ఆంజనేయులు, తోట సత్యం, గుర్రాల ఆంజనేయులు, సురేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం

### - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ





ఖమ్మం, నేటి శుభోదయ ::: డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలోని ఎంటీఆర్ సర్కిల్ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.





## నూతన ప్రజాప్రతినిధులు పారదర్శకంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో గల దమ్మపేట మండల కేంద్రం లో మల్లారం రైతువేదిక నందు నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నిక లలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు మండల స్థాయిలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమాల మొదటి విడత తరగతులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆది నారాయణ ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి మొదటి మెట్టు అని పేర్కొన్నారు. అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, విద్య, ఆరో గ్యం, వంటి అంశాలలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. ప్రజలు తమపై ఉంచిన న మ్మకాన్ని నిలబెట్టు కోవడం ప్రతి ప్ర జాప్రతినిధి కర్తవ్యమని గ్రామాల్లో పారదర్శకంగా నిబద్ధతతో పని చే యాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను అర్హులైన ప్రతి కుటుంబానికి చే రవేయాలని గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా సమన్వయంతో పరిష్కరిం చాలని పిలుపునిచ్చారు. మూడు విడతలుగా నిర్వహించనున్న ఈ శి క్షణలో గ్రామపాలన విధానం నిధుల వినియోగం అభివృద్ధి పనుల పర్యవేక్షణ గ్రామసభల నిర్వహణ వం టి అంశాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రవికు మార్, ట్రైనింగ్ ఆఫీసర్లు రాజేశ్వర రావు,రామ్మూర్తి, మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ పగడాల రమాదేవి, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాం బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నంబూరు మధు సేవలు చిరస్మరణీయం

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన లయన్స్ సభ్యులు
### ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పండ్లు బ్రెడ్స్ మజ్జిగ పంపిణీ



వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నంబూరి మధుసూదన్ రావు జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్స్, మజ్జిగ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ చలువాది నగేష్, లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ సేవా సిద్ధాంతాలను ఆచరణలోనికి తేవాలని ఉద్దేశంతో లయనిజంలో ప్రవేశించిన మధు అంచలంచెలుగా ఎదిగి జోన్ చైర్మన్, రీజియన్ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వర్తించి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారని వారు అన్నారు. 2022- 23 వి డి జి 2 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించటం ఆయన నాయకత్వానికి సేవా స్ఫూర్తికి నిదర్శనమని వారు అన్నారు. ఇంతటి గొప్ప సేవా చరిత్ర కలిగిన నంబూరు మధు మన మధ్య లేకపోవడం నిజంగా అత్యంత బాధాకరమని, కాని వారి సేవలు వారి ఆశయాలు ఎప్పటికీ నిలిచే ఉంటాయని వారన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఆయన సేవ స్ఫూర్తి ఎందరికో ఆదర్శనీయమని ఉంద్రు శ్యాంబాబు తెలిపారు. వారితో గడిపిన క్షణాలను లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న మాధురికి పదివేల రూపాయలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, లగడపాటి ప్రభాకర్ రావు అందించారు. ఈ జయంతి వేడుకల్లో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, కోశాధికారి గద్దె నీరజ, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, రాయపూడి వెంకటేష్, కొల్లా రాంబాబు, నంబూరి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, ముళ్ళపాటి సీతారాములు, సుగ్గల మాధవి, కాటేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# చిత్తశుద్ధితో ఇస్తేనే నిజమైన జకాత్




ఖమ్మం, నేటి శుభోదయ ::: రంజాన్ పవిత్ర దినాలలో ముస్లిమ్ సోదరులకు జకాత్ ఇచ్చే సంప్రదాయం ఉంది. తమ ఆదాయంలో కనీసం 2.5 శాతం జకాత్ రూపంలో నిరుపేదలకు సాయం అందించాలని ప్రవక్త ఉద్బోధ. నమాజ్, జకాత్ ఇస్లామ్ మూల స్తంభాలు. జకాత్ను వ్యక్తిగతంగా చెల్లిం చడానికే పరిమితం కాకుండా, జకాత్ వ్యవస్థను స్థాపించాలన్నది ఖురాన్ పిలుపు. నమాజ్ను ఇంట్లోనే ఒంటరిగా చదువుకున్న దానికంటే మసీదుకు వెళ్లి సామూహికంగా ఆచరిస్తే ఎన్నోరెట్ల పుణ్యఫలం దక్కుతుంది. అలానే జకాత్ దానాన్ని వ్యక్తిగతంగా ఇవ్వడం కన్నా, సమష్టిగా వినియోగిస్తే అధిక పుణ్యం అని ఖురాన్ పేర్కొన్నది. జకాత్ డబ్బును ఏదో దానంగా ఇస్తున్నామని కాకుండా చిత్తశుద్ధిగా ఇవ్వాలి. కుడిచేత్తో ఇస్తే ఎడమచేతికి తెలియనంత గుప్తంగా ఇవ్వాలన్నది ప్రవక్త బోధనల సారాంశం. జకాత్ తీసుకునేవారికి ఆత్మాభిమానం దెబ్బతిన కుండా సొమ్ము ఇచ్చే ఏర్పాటు చేయాలి. సమ ష్టిగా జకాత్ ఇవ్వడం వల్ల ఈ సమస్య ఉత్పన్నం కాదు. జకాత్ సొమ్ము వల్ల ఇచ్చేవారి సంపదలు కరిగిపోవు. శుద్ధి అవుతుంది. సమాజంలో పేదరిక నిర్మూలనకు ఇది చక్కని మార్గం. 'తమ సంపదను చిత్తశుద్ధితో కేవలం అల్లాహ్ సంతోషం పొందే ఉద్దేశంతో వ్యయపరచేవారి వ్యయాన్ని మెట్టప్రదేశంలో ఉన్న తోటతో పోల్చవచ్చు. భారీ వర్షం కురిస్తే అది రెట్టింపు పంటను ఇస్తుంది. ఒకవేళ భారీవర్షం కురవక, సన్నని జల్లు పడినా అదే దానికి చాలు. మీరు చేసేదంతా అల్లాహ్ దృష్టిలో ఉంది' అని ఖురాన్ వచనం. పవిత్ర మనసుతో ఇచ్చిన జకాత్ పరిపూర్ణమైనదని సెలవిచ్చారు ప్రవక్త.




## గ్రంథాలయ ఏర్పాటుకు రూ 40,000 లు ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటిన గ్రామ నివాసులు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్ ,ఉప సర్పంచ్ షేక్ దావూద్ ఆధ్వర్యంలో ఆరెంపుల గ్రామ నివాసులైన మీసాల నాగేశ్వర్ రావు (రాష్ట్ర చిత్ర కారుల సంఘం గౌరవ అధ్యక్షులు), మేడ సతీష్ (పోలీస్ డిపార్ట్మెంట్) కలిసి గ్రామంలో యువత మంచి మార్గంలో నడుచుకొని,చెడు వ్యసనాలకు లోను కాకుండా కాంపిటేటివ్ పరీక్షలు అలాగే మెయిన్స్,నీట్, గ్రూప్స్ నందు మెరిట్ సాధించేందుకు అవసరమయ్యే అన్ని పుస్తక సముదాయాల్ని గ్రంథాలయంలో ఉంచి వారికి తోడ్పాటు అందిస్తామని అందుకుగాను వారు ఇద్దరి భాగస్వామ్యంలో చెరో 20,000/- ల చొప్పున మొత్తం 40,000/- సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి చేసే సేవ మరువరానిది అని కొనియాడి ముమ్ముందు గ్రంథాలయనికి ఎటువంటి సహకారాన్నైన అందిస్తామని,గ్రామ అభివృద్ధిలో ముందు వరసలో ఉంటామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేయబోయే గ్రంథాలయ అభివృద్ధి కొరకు గ్రామంలో రాజకీయ వ్యాపార ఉద్యోగ అన్ని రకాల ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు ఈ గ్రంథాలయాన్ని సక్రమంగా వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్,గ్రామ పెద్దలు పప్పుల రమణ, పెరుమాళ్లపల్లి రమేష్ బాబు,ప్రాథమిక పాఠశాల,ప్రైమరీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, నాగుల్ మీరా మరియు సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్,శంకర్, ఫణి కుమార్, ముత్తయ్య, రవీందర్, ధర్మేంద్ర, కన్ని తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ సంబరాలు



ఏన్కూరు.( నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల కేంద్రంతో పాటు గార్ల ఒడ్డు, తూతక లింగన్నపేట, రేపల్లెవాడ, భగవాన్ నాయక్ తండ, హిమామ్ నగర్, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువతీ, యువకులు రంగులు జల్లుకుంటూ కోలాహలంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు రకరకాల రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే హోలీ పండుగ కావటంతో అందరు కలిసికట్టుగా జరుపుకున్నారు.




## కోదాడలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి : కొల్లు వెంకటేశ్వర రావు



కోదాడ, నేటి శుభోదయ ::: రాబోయే మూడు నెలలు ఉష్ణోగ్రత తీవ్రంగా పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా కోదాడ పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా మున్సిపల్ పాలకవర్గం తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 35 వార్డులలో ఉన్న బోర్లు అన్నీ పని చేస్తుండేలా మరమ్మత్తులు చేయించాలని చెప్పారు. దాతలను ప్రోత్సహించటం ద్వారా లేదా మున్సిపాలిటీ సొంతంగా సమకూర్చుకున్న మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి ఉన్న వార్డులలో ప్రతిరోజూ ఉచితంగా మంచినీటిని సప్లై చేయాలని డిమాండ్ చేసారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో మున్సిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఉ. 10 గం.ల నుండి సా. 4 గం.ల వరకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి పాదాచారుల దాహార్తిని తీర్చాలని విజ్ఞప్తి చేసారు.

## కోనేటి లక్ష్మయ్యకు ఘన నివాళులర్పించిన ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరంలో గల పరిధిలోని బోనకల్ రోడ్డు శ్రీరామ్ హిల్స్ నందు కోనేటి లక్ష్మయ్య దశదినకర్మ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొని కోనేటి లక్ష్మయ్య కుమారుడు కోనేటి నారాయణను పరామర్శించి మనోధైర్యంతో ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, శెట్టి రంగారావు, ఆకుతోట రాజశేఖర్, అనంతుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి, జర్నలిస్టులు ప్రాణాలను కాపాడుకోండి

- జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ అభినందనీయం
- రవికాంత్ రమణ సేవలు అభినందనీయం
- జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్
- జర్నలిస్టులకు అన్ని విధాల అండగా ఉంటా
- మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ
- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగా రెడ్డి



అనంతపురం, నేటి శుభోదయ ::: వర్కింగ్ జర్నలిస్టు లందరూ ప్రాణం విలువ తెలుసుకొని విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ తప్పక ధరించాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్ల ను పంపిణీ చేశారు.



అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచో ఫెర్రర్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరిస్తే అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో రవికాంత్ రమణా సేవలు ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. మచ్చ రామలింగారెడ్డి నిత్యం జర్నలిస్టుల కోసం ఎల్లప్పుడూ పని చేస్తుంటారని, తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగు నింపాలని మంచో ఫెర్రర్ సూచించారు. మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ కొప్పల వెంకట రమణ మాట్లాడుతూ తన ట్రస్టు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలను దక్కించుకుని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి రాజగోపాల్వ, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్, షాకీర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొదట ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతం నుంచి రోడ్డు ప్రమాదాలకు సంబంధిన వార్తలు డెస్క్ కు వస్తుంటాయని అందులో ఎక్కువ మంది హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. విధుల నిమిత్తం బయటకు వెళ్ళే ప్రతి జర్నలిస్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి సహకారం అందించిన మీనాక్షమ్మ పౌండేషన్ చైర్మన్



వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క జర్నలిస్టు హెల్మెట్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించడంతో పాటు అవసరం అయిన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని కోరగా అందుకు వెంకట రమణ సమ్మతించారు. ఇల్లు లేని ప్రతి జర్నలిస్టు కూడా ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని మచ్చా రామలింగా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్ కి "కుర్రా కోటి సూర్యమ్మ స్మారక జీవన సాఫల్య పురస్కారం



ఒంగోలు, నేటి శుభోదయ ::: శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సాహిత్య సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 18వ తేదీ ఉదయం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించే" శ్రీపరాభవ"నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలలో ప్రముఖ సినీ నటుడు అజయ్ ఘోష్ కి తమ తల్లి గారి పేరిట కుర్రాకోటి సూర్యమ్మ స్మారక జీవన సాఫల్య పురస్కారం అందిస్తున్నట్లు సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా ఆహ్వాన కవి సమ్మేళనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అజయ్ ఘోష్ ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి ప్రకాశం జిల్లా బాపట్లలో జన్మించారు. వీరి తండ్రి పేరు ప్రత్తిపాటి ఆదినారాయణ. ఆయన ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు. స్వతంత్ర సమరయోధుడు అజయ్ ఘోష్ అనే పేరు తన కుమారునికి పెట్టుకున్నారు. అజయ్ ఘోష్ సినిమా రంగంలోకి రాకముందు ప్రజా జీవితంలో అనేక కష్టాలు పడి, ఉన్నతమైన లక్ష్యంతో కళా రంగంలో విజయాలు సాధించారని పేర్కొన్నారు. సమాజం పట్ల అజయ్ ఘోష్ కి ప్రత్యేక దృక్పథం ఉందన్నారు. తాను ఎంత ఎదిగినా సామాన్యుడి గానే భావిస్తారని చెప్పారు. 2004లో సిబిఐ ఆఫీసర్ అనే చిత్రం ద్వారా ఈయన సినీ రంగ ప్రవేశం జరిగిందని తెలిపారు. నాటక రంగం పట్ల కూడా ఆయనకి విశేషం మక్కువ ఉందన్నారు. రంగస్థలం మీద వివిధ పాత్రలు పోషించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. ఈ విధంగా సినీ ప్రస్థానం కొనసాగిస్తున్న సమయంలో సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన "పుష్ప " చిత్రంలో కొండారెడ్డి పాత్ర పాన్ ఇండియా స్థాయిలో ఆయనకి గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఈ విధంగా నాటక, సినీ, ప్రజాసేవలో తనదైన బాణితో ముందుకు సాగుతున్న ఆయనను జీవన సాఫల్య పురస్కారానికి తమ కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఫిబ్రవరి 18వ తేదీ జరిగే సభలో జిల్లా ప్రముఖుల చేతుల మీదుగా ఆయనకు ఈ జీవన సాఫల్య పురస్కారం అందజేయడం జరుగుతుందన్నారు. కవులు,కళాకారులు, తటటలుగు భాషాభి మానులందరూ ఈ కార్యక్రమానికి హాజరై దిగ్విజయం చేయాలని కుర్రా ప్రసాద్ బాబు కోరారు.

# దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం

- గత పదేళ్లుగా దేవాన్ష్ పుట్టినరోజున తిరుమలలో అన్నదానం చేస్తున్నాం
- అలాంటి మాపై ఆరోపణలు చేస్తున్నారు
- మీ నాయకుడు జగన్ రెడ్డి డిక్లరేషన్ పై కనీసం సంతకం పెట్టలేదు
- తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ జరిగిందని సీబీఐ ఛార్జిషీట్ లో స్పష్టంగా చెప్పారు
- కల్తీ జరగలేదని చెప్పడానికి వైసీపీ నేతలకు సిగ్గుండాలి,
- దేవుడు మిమ్మల్ని వదిలిపెట్టడు
- మండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలపై నిప్పులు చెరిగిన మంత్రి లోకేష్



అమరావతి, నేటి శుభోదయ ::: దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం ఉంది. గత పదేళ్లుగా దేవాన్ష్ పుట్టినరోజున తిరుమలలో అన్నదానం చేస్తున్నాం. అలాంటి మాపై ఆరోపణలు చేస్తున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ అంశంపై మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. మండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి నారా లోకేష్ నిప్పులు చెరిగారు. నెయ్యి కల్తీ అంశంపై శాసనమండలిలో చర్చ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీపై తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ సభ్యుల ఆరోపణలపై మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆరోపణలు చేయాలంటే ఆధారాలతో సభకు రావాలి. గత పదేళ్లుగా మా బాబు పుట్టినరోజు మార్చి 21 తిరుమలలో అన్నదానం చేస్తున్నాం. అలాంటి మాపై ఆరోపణలు చేస్తున్నారు. టెండర్ లో ఎల్-3 వస్తే రాదు. ఎల్-1 వారికి మాత్రమే వస్తుంది. కామన్ సెన్స్ ఉండాలి. లడ్డూలో కల్తీ అంశం తప్ప వైసీపీ సభ్యులు అన్నీ మాట్లాడతారు. సీబీఐ ఇచ్చిన రిపోర్ట్ లో కల్తీ జరిగిందని చాలా స్పష్టంగా చెప్పింది. వైవీ సుబ్బారెడ్డి కూడా కల్తీ జరిగిందని ఒప్పుకున్నారు. ఇప్పుడు నెయ్యి మార్కెట్ ధర పెరిగింది. కల్తీ చేసి రూ.300కి నెయ్యి సప్లై చేయమంటారా? వైసీపీ కల్తీ చేసినట్లు చేయమంటారా? మార్కెట్ ప్రైస్ ఎంతుందో ఈ రోజు కామన్ సెన్స్ తో గూగుల్ లో చెక్ చేసుకోవచ్చు. కావాలని ఆరోపణలు చేస్తున్నారు. దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం. మాకు రైట్ ఉన్నా తిరుమలలో ఏనాడూ ముఖద్వారం నుంచి వెళ్లలేదు. క్యూ కాంప్లెక్స్ నుంచి వెళ్లిన ఘనత మాది. మీ నాయకుడు జగన్ రెడ్డి డిక్లరేషన్ పై కనీసం సంతకం పెట్టలేదు. మీరా మాట్లాడేది అంటూ నిలదీశారు. కల్తీ జరగలేదని చెప్పడానికి సిగ్గుండాలని, దేవుడు మిమ్మల్ని వదిలిపెట్టడని మండిపడ్డారు.

# ఉద్యమాలకు పెన్షనర్లు సిద్ధంకండి

## ఉపాధ్యాయ, ఉద్యోగులు బాసటగా నిలవాలి ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమకు రావలసిన ఉద్యోగ విరమణ బకాయిలకై ఉద్యమానికి సిద్ధం కావాలని, పెన్షనర్లు చేసే ఉద్యమానికి ఉపాధ్యాయ ఉద్యోగులు బాసటగా నిలవాలని ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య పెన్షనర్లకు పిలుపు ఇచ్చారు. బుధవారం కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించి పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు, ఇతర సమస్యలపట్ల ప్రభుత్వ నిర్లిప్త వైఖరి శోచనీయమన్నారు. ఉద్యోగ విరమణ బకాయిలకోసం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యమాలకు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు బాసటగా నిలవాలని పుల్లయ్య కోరారు. రానున్న రాష్ట్ర బడ్జెట్ లో పెన్షనర్ల బకాయిలకై ప్రత్యేకంగా ఇరవై వేల కోట్లు కేటాయించాలని, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, మార్కెట్ కమిటీ, గ్రంధాలయ పెన్షనర్లకు ట్రెజరి ద్వారా పెన్షన్లు చెల్లించాలని ఎస్జిపిఏటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. పదుల సంఖ్యలో పెన్షనర్ల వరుస మరణాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అని, ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లిప్త వైఖరి మార్చుకోవాలని, పెండింగ్ డిఆర్ ను పెన్షనర్లకు ఏకమొత్తంగాచెల్లించాలని, పిఆర్సి ని సత్వరం ప్రకటించాలని తమ సంఘం కోరుతున్నట్లు పరిశ పుల్లయ్య తెలిపారు.స్వతంత్ర దేశమైన ఇరాన్ లో వందలాది పౌరుల మరణాలకు, ఆదేశ సుప్రీం ఆయతుల్లా ఖమేని తదితరుల మరణాలకు కారణమైన అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధోన్మాద చర్యలను సమావేశం నిరసించింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, అసోసియేట్ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి, కార్యదర్శులు రాధాకృష్ణ, ప్రసాదరావు, నాగప్రసాద్, హుస్సేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవి డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో మధుకు ఘన నివాళులు



నేటి, శుభోదయ ::: వైరా వాసవి డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలోని డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు మిల్లు వద్ద నంబూరు మధు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం నంబూరి శ్రీనివాసరావు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ నంబూరు మధు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ఆయన చేసిన సేవలు మరువలేనివని వారి పేర్కొన్నారు ముఖ్యంగా మా అన్న లేని లోటు మా కుటుంబానికి తీరని లోటు అని శ్రీనివాసరావు అన్నారు. ఆయన మా కుటుంబానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వాసవి కళ్యాణ మండపం రీ కనెక్షన్ లో మధు చేసిన సేవలు మరువలేని వని ఏ పని చేసిన అంకిత భావంతో అత్యంత శ్రద్ధతో పనిని పూర్తి చేసి చూపించగల వ్యక్తి మధుసూదన్ రావు అని వారన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ప్రభుత్వాసుపత్రి నందు పండ్లను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి డైమండ్ క్లబ్ సెక్రటరీ వజినేపల్లి రవి, వాసవి కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల ప్రసాదరావు, కొల్లా రాంబాబు, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి వెంకటరమణ, కాటేపల్లి రామకృష్ణ, కొణతాలపల్లి సుబ్బారావు, నంబూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రనిధికి ఐ బాల్ సేకరణ



నేటి, శుభోదయ ::: లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో బుధవారం స్వర్గస్తులైన కీర్తిశేషులు బందారు నాగమణి రెండు కళ్ళను ఖమ్మం నేత్ర నిధి వారి ఆధ్వర్యంలో సేకరించి వాటిని భద్రపరిచి హైదరాబాద్ పంపించి వాటిని మరొక ఇద్దరికి కంటి చూపుని ఇచ్చే విధంగా పంపించండం జరిగింది . కార్యక్రమంలో పాల్గొన్న 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి, సీతారాములు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఆర్యవైశ్య నాయకులు మిట్టపల్లి నాగి, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు తదితరులు పాల్గొని మాట్లాడుతూ రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు ఇటువంటి కార్యక్రమాల్ని ప్రోత్సహిస్తున్నారని కళ్ళను దానం చేయడం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని మరణానంతరం కళ్ళను వృధా చేయడం కంటే కళ్ళను దానం చేయడం ద్వారా మరొక ఇద్దరికీ కంటిచూపుని ప్రసాదించుట ఎంతో గొప్ప శుభ పరిణామం అని ప్రతి ఒక్కరు కూడా వారి మరణాంతరం కళ్లను దానం చేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, గజ్జల కృష్ణమూర్తి, బందారు రామారావు, భూక్య వీరభద్రం, భాస్కరరావు, రంగనాయకులు, నాగేశ్వరరావు, సరిత, అనుమోలు భాస్కరరావు, చలువాది రమేష్, కవిత, నార్ల నవీన్, పద్మజ, నాగుబండి రామారావు, పోల శ్రీను, నూకల ప్రసాద్, పెనుగొండ రామారావు, మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు కొనతాలపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత
### అందజేసిన సోషల్ వర్కర్,లతీఫ్



నేటి, శుభోదయ ::: వైరా మండలం సిరిపురం కేజీ జడ్పీఎస్ఎస్ పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు , ఉప సర్పంచ్ , జంగా పుష్పావతి ముఖ్యఅతిథిగా పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. తల్లాడ మండలం , పాత పినపాక జడ్పీ ఎస్ఎస్ 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు లతీఫ్ మాట్లాడుతూ మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభోత్స నందున ప్రతి విద్యార్థి భయపడకుండా పట్టుదలతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి మన పాఠశాలకి మన గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమానికి , సిరిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ , శెట్టిపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జంగా పుష్పవతి, షేక్ కతీజాబి , నూర్జహాన్ , అమ్మ కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణవేణి , గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయురాలు , సూర్య కుమారి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## జిల్లా లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 4 (నేటి శుభోదయ)జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు .బుధవారం యాదగిరిగుట్ట లో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్నతీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ...మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం తనిఖీచేశారు. ప్రశాంతవాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## గొంతులో పెన్ క్యాప్ ఇరుక్కొని ప్రాణాపాయం
### చాకచక్యంగా ఎండోస్కోపీ చేసి కాపాడిన డాక్టర్ నవీన్ ఆడెపు



మంచిర్యాల మార్చి 4, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: అప్రమత్తతతో వైద్యుడు ప్రాణాపాయం నుంచి బాలుడిని కాపాడిన ఘటన మంచిర్యాలలో చోటుచేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడు నిఖిల్ పాఠశాలలో అనుకోకుండా పెన్ క్యాప్‌ను మింగాడు. అది గొంతులో ఇరుక్కొని శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు. ఎదుర్కొన్నాడు. బాలుడి పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు వెంటనే మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నవీన్ ఆడెపు అత్యవసరంగా పరీక్షించి, ఎండోస్కోపీ ద్వారా గొంతులో ఇరుక్కున్న పెన్ క్యాప్‌ను చాకచక్యంగా తొలగించారు. సమయానికి చికిత్స అందడంతో బాలుడు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకుని వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ ఆడెపు మాట్లాడుతూ, చిన్నపిల్లలు నోళ్లలో పెన్ క్యాప్‌లు లేదా చిన్న వస్తువులు పెట్టుకుని ఆడటం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇటువంటి నిర్లక్ష్యం ప్రాణాపాయ పరిస్థితులకు దారితీస్తుందని, పిల్లలపై తల్లిదండ్రులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సిందే

### 2004లో వైఎస్ సీఎం అయ్యాక రాష్ట్రంలో మారణ హోమం
### తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసేందుకే బిల్లు
### శాసనసభలో నియామకాల సవరణ బిల్లును ప్రతిపాదించిన మంత్రి లోకేష్

అమరావతి, నేటి శుభోదయ ::: పల్నాడులో బీసీ నాయకుడు తోట చంద్రయ్యను అతి కిరాతకంగా హతమార్చిన ఆనాటి విజువల్స్ ఏపీలోనే కాదు, భారతదేశంలోని చాలామంది ప్రజలు చూశారు. వీడియో రికార్డు కూడా ఉంది. అటువంటి చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని మేము నిర్ణయించాం. ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఈ బిల్లు తెస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును మంత్రి లోకేష్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఈ విషయమై కేవలం టీడీపీలోనే కాకుండా కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ నాయకులతో కూడా చర్చించాం. కేబినెట్ లో కూడా పవనన్నతో మాట్లాడితే ఆయన ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఫ్యాక్షన్ లో చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తే, వారి జోలికిరావడానికి ప్రత్యర్థులు భయపడతారని భావించి కేబినెట్ లో చర్చించి ఈ బిల్లు తీసుకువచ్చాం. కేబినెట్ ఆమోదం తెలిపింది. శాసనసభకు తీసుకువచ్చాం. 2025 సెప్టెంబర్ లో ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. బీసీ బిడ్డకు ఉద్యోగం ఇవ్వాలని మేం కౌన్సిల్ కు బిల్లు పంపిస్తే కావాలని అక్కడ ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బిల్లును వారు మండలిలో తిరస్కరించినా, నిబంధనలకు లోబడి మేం అసెంబ్లీలో పాస్ చేస్తామని చెప్పాం. కానీ, బిల్లుపై ఏ నిర్ణయం తీసుకోకుండా అక్కడ తొక్కిపట్టారు. దీంతో ఒక బాధ్యతగా భావించి మళ్లీ ఈ బిల్లు శాసనసభకు తీసుకొచ్చాం, దీనిని ఎవరూ ఆపలేరు. దీనిపై ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒక్క తోట చంద్రయ్య కుటుంబానికే కాదు, ఏపీలో ఏ కుటుంబానికి ఈ విధంగా అన్యాయం జరగకూడదన్నదే మా లక్ష్యం. ఇది ఒక ఫేవర్, చారిటీ కాదు. ఇది మనందరి బాధ్యత. ఫ్యాక్షన్ కి ఫుల్ స్టాప్ పెట్టాలి. ఇలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే ఈ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా మంత్రి లోకేష్ సహచర శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. ఫ్యాక్షన్ అంటే రాజకీయ హత్యలు. ఒక కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసి, పెద్దదిక్కు లేకుండా చేసి యావత్ కుటుంబాలను రోడ్డుపైకి తేవడమే ఫ్యాక్షనిస్టుల ప్రధాన లక్ష్యం. 2019-24 నడుమ కూడా ఫ్యాక్షన్ దాడులు పెద్దఎత్తున కొనసాగాయి. బలహీనవర్గాలకు చెందిన బీసీ నాయకుడు, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12న నడివీధిలో మెడపై కత్తితో నరికి దారుణంగా హతమార్చారు. హత్యచేసే సమయంలో వారి నాయకుడికి జై కొడితే వదిలేస్తామని ఒత్తిడి తెస్తే నేను చచ్చిపోయినా ఫర్వాలేదు, పసుపుజెండా వదలనని చెప్పిన వ్యక్తి తోట చంద్రయ్య. ఆనాడు జై చంద్రబాబు, జై తెలుగుదేశం అన్నందుకు అతి కిరాతకం చంపేశారని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక నేను 1983లో జన్మించా. నాకు ఊహ వచ్చినప్పటి నుంచి నేను రాజకీయాలను క్లోజ్ గా గమనిస్తూ వచ్చా. అంతకుముందు ఫ్యాక్షన్ రాజకీయాలకు ఏపీ కేరాఫ్ అడ్రస్ గా ఉండేది. 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏ పార్టీ అని చూడకుండా ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలనే లక్ష్యంతో ఆనాడు యుద్ధం ప్రకటించారు. ఒక పక్క ఫ్యాక్షనిజం, మరోపక్క నక్సలిజంపై పోరాడారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొదటి రెండు సంవత్సరాల్లో 164మంది టీడీపీ కార్యకర్తలను అతిదారుణంగా, కిరాతకంగా చంపేశారు. ప్రత్యేకంగా ఉమ్మడి అనంతపురంలో ఈ మారణకాండ ఎక్కువగా జరిగింది. మా నాయకులు ఒకరువెళ్లి హత్యజరిగిన కుటుంబాన్ని పరామర్శించే లోపు మరో కుటుంబంలో హత్య జరిగిందని కబురు వచ్చేది. అలా ఆనాడు హత్యల పరంపర కొనసాగింది. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలు మళ్లీ ఆ మార్గంలో వెళ్లకూడదనే ఉద్దేశంతో, వారి పిల్లల కోసం చంద్రబాబు హైదరాబాద్ లో ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. ఆ పిల్లలను సొంత పిల్లల మాదిరి ప్రత్యేక శ్రద్ధతో చదివించారు, మాకు కూడా అంత సమయం ఇవ్వలేదు. ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన వారి పిల్లలను పరామర్శించేందుకు నెలకు ఒకసారి స్కూలుకు వెళ్లి వారి బాగోగులు చూసుకునే వారు. వారికి కౌన్సిలింగ్ చేసి మీరు ఫ్యాక్షన్ లోకి వెళ్లవద్దని హితవు పలికారు. ఇటువంటి ప్రయత్నం భారతదేశంలో ఏ రాజకీయపార్టీ చేయలేదు, కేవలం ఒక తెలుగుదేశం మాత్రమేబాధ్యతగా ముందుకు తీసుకెళ్లిందని మంత్రి లోకేష్ చెప్పారు.

## గిరిజన తండాలో హోలివేడుకల్లో పాల్గొన్న
### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 4 ( నేటి శుభోదయ)బంజారాలతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేసిన బీర్ల అయిలయ్య బొమ్మలరామారం మండలం గోవింద్ తండాలో హెలీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. హెలీ సందర్భంగా తండా వాసులతో కలిసి రంగులు చల్లుకుని ఆనందాన్ని పంచుకున్నారు. బంజారా సోదర సోదరీమణులతో కలిసి సాంప్రదాయ నృత్యాల్లో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. గోవింద్ తండా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. తండా వాసులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.



## చింతకాని యువకుడు “డ్రోన్ “ప్రతిభ
### రిమోట్ పైలెట్ శిక్షణ పూర్తి చేసిన నారపోగు రామకృష్ణ
### ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేత




ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం చింతకాని గ్రామ పంచాయతీకి చెందిన నారపోగు రామకృష్ణ వ్యవసాయ రంగంలో సరికొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఇటీవల కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఎంపికై హైదరాబాదులో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రోన్ రిమోట్ పైలెట్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ లో పి జె టీ యు డ్రోన్ అకాడమీ నిర్వహించిన సిద్ధాంత ప్రయోగిక శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు రూపొందించిన ఈ శిక్షణలో డ్రోన్ ద్వారా ఎరువులు పురుగుమందులు పిచికారి విధానాలు భద్రత నియమాలు, నిర్వహణ తథితర అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం నిర్వహించిన చివరి పరీక్షల్లో రామకృష్ణ ఉత్తీర్ణత సాధించారు . రిమోట్ పైలెట్ శిక్షణ కంప్లీట్ చేసి,సర్టిఫికెట్ జిల్లా కలెక్టర్ దూరిసెట్టి అనుదీప్ కుమార్ చేతుల మీదుగా అందుకొని, గ్రామస్తులకు గర్వకారణంగా నిలిచాడు . ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అలవర్చుకొని ఇతరులకు పూర్తిగా నిలబడనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు రామకృష్ణ తెలిపారు. ఇటువంటి శిక్షణ రైతులకు ఎంతో అవసరమని కలెక్టర్ అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ మద్ది రావమ్మ అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొన్న
### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండల కేంద్రంలో ఒకట వ వార్డులో శ్రీశ్రీశ్రీ మద్దిరావమ్మ అ మ్మవారి ఆలయ వార్షికోత్సవం కా ర్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం మండల కేంద్రంలో శ్రీ శ్రీ ఎంటర్ ప్రై సెస్ ను ప్రారంభించి తరువాత ప ట్టణంలోని పలు ప్రైవేట్ కార్యక్ర మాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఒకటవ వార్డు కౌన్సిలర్ డేరంగుల ప్రసాద్, రెండవ వార్డ్ కౌ న్సిలర్ దగ్గుమాలి మౌనిక, దగ్గుమిల్లి నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సాహితీ ఆడబిడ్డ కు ఘన సత్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం సాహితి ఆడబిడ్డలకు ఘన సత్కారం లభించింది. ఇటీవల విజయవాడ లో శ్రీశ్రీ కళా వేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యం లో వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా అధ్యక్షులు గాజుల భారతి శ్రీనివాస్ కు 2026 కు గాను మహిళా ప్రత్యేక అవార్డు కీర్తి రత్న ను కత్తి మండ ప్రతాప్, ఈశ్వరి భూషణం, దేవికా రాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నిరంగాలలో మహిళలు అగ్రస్థానంలో ఉంటూ సమాజసేవా, విద్యాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకోంటున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వేంకట స్వామి నాయుడు, కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్,బి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, కాంతేశ్వర్ రావు, జయవాసు, కొంపెల్లి రామయ్య, శైలజ, వసంత, మధు శ్రీ, కందుల సుధాకర్, గుడిసె రాజశేఖర్,శోభనాద్రి, సలాం, హుస్సేన్, వీరభద్రం తదితరులు అభినందనలు తెలియజేశారు.



## నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూ సేకరణ చేస్తే ప్రతిఘటన ఉద్యమం తప్పదు
### బహుళ పంటలు పండే భూములు భూసేకరణ చట్టవిరుద్ధం
### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి



కొయ్యలగూడెం, నేటి శుభోదయ ::: బహుళ పంటలు పండే భూములు భూసేకరణ చట్ట విరుద్ధమని, నేవీ ఆయుధ డిపో పేరుతో రైతుల భూములను బలవంతంగా లాక్కుంటే ప్రతిఘటన ఉద్యమం తప్పదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం కొయ్యలగూడెం మండలంలోని బోడిగూడెం, మంగపతి దేవి పేట, బర్కిట్ నగర్,ఊట్ల గూడెం గ్రామాలలో పర్యటించి ప్రతిపాదిత నేవీ ఆయుధ డిపో ప్రాంతంలోని పంట పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకుల బృందం పరిశీలించింది .





ఆయా గ్రామాల రైతులతో రైతు సంఘం నాయకులు మాట్లాడారు. బలవంతపు భూ సేకరణ చేస్తే ప్రజలు, రైతులు ఇబ్బంది పడే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ప్రభుత్వ అవసరాలకు భూ సేకరణ చేస్తే 70 శాతం ప్రజల ఆమోదం తెలపాల్సి ఉందని చెప్పారు. నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతంగా భూములు లాక్కోవాలని చూడడం తగదన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవితాలను నాశనం చేయవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంసాని కిషోర్,జక్కు పెద వెంకన్న,టి.మధు, కానూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తాగేనీటిలో మురుగు నీరు సరఫరా!
### నగరంలో కలుషిత జలాలు కలవరం

వరంగల్ ప్రతినిధి :నేటి శుభోదయ మార్చి 04,: వరంగల్ మహా నగరంలో 19వ డివిజన్ ప్రాంతంలో కలుషిత జలాలు సరఫరా అవుతున్నా స్థానిక డివిజన్ అధికారులు పట్టించుకోవడం లేదు. డివిజన్ లోని వివేకానంద కాలనీ, ఇంధిర నగర్ కాలనీ, సోసైటీ కాలనీ మధ్య గల వీధిలో నీటి సరఫరా సమయంలో మురుగు వస్తోంది. గతంలో డ్రైనేజీ లైన్ నిండితే తాగునీరు కలుషితంగా వచ్చేది. కానీ ప్రస్తుతం డ్రైనేజీ లైన్ నిండకపోయినా కలుషిత నీరు వస్తోంది. మొదటి పది నిమిషాల పాటు నీరు పట్టుకోలేక వదిలేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక వాటర్‌బోర్డు అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతంలో తాగునీటి పైపులైన్ కూడా ఐదారేళ్ల క్రితమే ఏర్పాటు చేశారు. కలుషిత జలాలు సరఫరా కావడానికి కారణాలను కనీసం తెలుసుకోవడం లేదు. సమస్య పరిష్కారం చేయడం లేదు. కలుషిత జలాలు తాగి డివిజన్ లో ఇలాంటి ఘటనలు తలెత్తితేనే వాటర్‌బోర్డు అధికారులు మేలుకుంటారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.




### పైపులైన్ల ఛాంబర్ల వద్ద లీకేజీలతోనే

నగరంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్ల ఛాంబర్ల వద్ద లీకేజీలవుతున్నాయి. అక్కడ బుదర పేరుకుపోయి పైపులైన్లలోకి చేరుతోంది. పైపులైన్ల వాల్వ్‌ల ఏర్పాటు కోసం, ఛాంబర్ల మరమ్మతు కోసం అత్యవసర పనుల కింద చేపడుతున్నారు. కానీ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. గ్యారంటీ, వారంటీ లేకుండా సాగుతున్న పనులు కావడంతో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తున్నారు. కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు వాల్వ్‌ల మరమ్మతు పేరుతో జేబులు నింపుకుంటున్నారు

## చెడుపై మంచికి జయం..
## భారతీయ సంస్కృతికి సంజీవ ప్రతిబింబం హోలీ
### మాణిక్యమా గూడ గ్రామంలో.. సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు





(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 04:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మగూడలో గ్రామ సర్పంచ్ పద్మ కృష్ణ మాట్లాడుతూ...రంగుల పండుగ “హోలీ” పండుగ అంటే..?వసంత రుతువు రాకకు స్వాగతం పలుకుతూ, చెడుపై మంచి సాధించిన అద్భుత విజయానికి ప్రతీకగా మనం జరుపుకునే అత్యంత ఆనందోత్సాహాల పండుగ ఈ హోలీ. ప్రకృతి తన పాత ఆకులను రాల్చి సరికొత్త చిగురులతో ఎలాగైతే ముస్తాబవుతుందో... అలాగే మనందరి జీవితాల్లోని కష్టాలు, చేదు జ్ఞాపకాలు తొలగిపోయి, సరికొత్త ఆశలు, సంతోషాలు ఈ రంగుల పండుగతో వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ పవిత్రమైన రోజున కుల, మత, వర్గ, ప్రాంతీయ భేదాలన్నింటినీ ఆ హోలీకా దహనంలో దహించివేసి, కేవలం మానవత్వంతో, ప్రేమానురాగాలతో సమాజం మొత్తం ఏకతాటిపై నడవాలని ఆశిస్తున్నాను. ?మన తెలంగాణ సమాజానికీ, ప్రజలందరికీ మరియు నా తోటి సోదరసోదరీమణులకు ఈ హోలీ పండుగ సకల శుభాలను, అంతులేని సంతోషాన్ని, ఆరోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. రసాయన రంగులకు దూరంగా, సహజసిద్ధమైన రంగులతో పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పండుగను జరుపుకుందాం. హోలీ రోజున ఒకరి మీద ఒకరు చల్లుకొనేది రంగులు కాదుబిఅనురాగ , ఆప్యాయతలు కలిసిన పన్నీటి రంగుల జల్లులు ?ప్రతి ఒక్కరికీ సురక్షితమైన,సంతోషకరమైన హోలీ పండుగ శుభాకాంక్షలు! ఈ యొక్క వేడుకలలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు యువకులు హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారని గ్రామ సర్పంచ్ పద్మకృష్ణ తెలియజేశారు

# మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కి శుభలేఖను అందజేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్





(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 04:): మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మరియు పిసిసి జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇచ్చిన ముదిరాజ్ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్..రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీ పిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి కి పెండ్లి పత్రిక ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహము ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గద గూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ లో శ్రీ దత్తాత్రేయ పల్లకిసేవ



నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ కాలనీలో ప్రతి నెల మొదటి గురువారం దత్తాత్రేయ స్వామికి క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భం గా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్రీ దత్తాత్రేయ పల్లకి సేవ స్వామివారి ఊరేగింపు సాయంత్రం 6:35 గంటలకు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్న దాన వితరణ. ఈ కార్యక్రమంలో శ్రీ దత్తాత్రేయ ఆలయ కమిటీ సభ్యులు మహా శెట్టి కాశీనాథ్ పటేల్, ముత్యాల మహేష్ కుమార్, (టీచర్) మహాశెట్టి శివలింగప్ప పటేల్,ముత్యపు హన్మండ్లు, పెండ్కర్ దీపక్ (టీచర్),తదితరులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# సామరస్యానికి ప్రతీక "హోలీ" సిహెచ్ యాదయ్య

### అమీర్ పేట్ గ్రామంలో.. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 04:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ...రంగుల పండుగ "హోలీ" పండుగ అంటే..?వసంత రుతువు రాకకు స్వాగతం పలుకుతూ, చెడుపై మంచి సాధించిన అద్భుత విజయానికి ప్రతీకగా మనం జరుపుకునే అత్యంత ఆనందోత్సాహాల పండుగ ఈ హోలీ. ప్రకృతి తన పాత ఆకులను రాల్చి సరికొత్త చిగురులతో ఎలాగైతే ముస్తాబవుతుందో... అలాగే మనందరి జీవితాల్లోని కష్టాలు, చేదు జ్ఞాపకాలు తొలగిపోయి, సరికొత్త ఆశలు, సంతోషాలు ఈ రంగుల పండుగతో వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ పవిత్రమైన రోజున కుల, మత, వర్గ, ప్రాంతీయ భేదాలన్నింటినీ ఆ హోలీకా దహనంలో దహించివేసి, కేవలం మానవత్వంతో, ప్రేమానురాగాలతో సమాజం మొత్తం ఏకతాటిపై నడవాలని ఆశిస్తున్నాను. మన తెలంగాణ సమాజానికీ, ప్రజలందరికీ మరియు నా తోటి సోదరసోదరీమణులకు ఈ హోలీ పండుగ సకల శుభాలను, అంతులేని సంతోషాన్ని, ఆరోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. రసాయన రంగులకు దూరంగా, సహజసిద్ధమైన రంగులతో పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పండుగను జరుపుకుందాం. హోలీ రోజున ఒకరి మీద ఒకరు చల్లుకొనేది రంగులు కాదుబిఅనురాగ , ఆప్యాయతలు కలిసిన పన్నీటి రంగుల జల్లులు ప్రతి ఒక్కరికీ సురక్షితమైన,సంతోషకరమైన హోలీ పండుగ శుభాకాంక్షలు! ఈ యొక్క వేడుకలలో పాటు గ్రామ పెద్దలు యువకులు హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో, వల్కల యాదగిరి గౌడ్, వార్డ్ సభ్యులు డప్పు జనార్ధన్, మంచినీళ్ల శ్రీనివాస్, వార్డ్ సభ్యులు , మాజీవార్డ్ సభ్యులు సాంబ మల్లేష్, కడల భాస్కర్, ఎర్ర చంద్రమోహన్, ఆవుల శంకరయ్య, బ్యాగరి నరసింహ, కప్పరి రాములు, తదితరులు పాల్గొన్నారు


# మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖేడ్: ఎమ్మెల్యే

### ప్రజలకు నీటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటాం

### అధికారులు స్పందించి 24 గంటల్లో సమస్యను పరిష్కరించాలన్నారు ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి:వడ్ల జ్ఞానేశ్వర్ వేసవి కాలంలో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నీటి ఇబ్బందులు ఏర్పడకుండా చేయడానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు ప్రణాళికలపై బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే అధికారులతో సమావేశంలో మాట్లాడుతూ... మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీటి సరఫరా వ్యవస్థలో నీటి లభ్యత, కాలువ-పైప్‌లైన్ల దుర్భేధ్యాలు, పంపు సెట్ల పనితీరు, గ్రామాల స్థాయి నీటి ట్యాంకుల సామర్థ్యం గురించి వివరణ కోరారు. అలాగే, వేసవిలో నీటి కొరత, లీకేజీల వల్ల వృథాగా వెళ్తున్న నీటిని తగ్గించడానికి తీసుకోవాల్సిన శాస్త్రీయ చర్యల పై అధికారులను సూచనలు చేశారు. ఈ సమీక్ష ప్రకారం, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటి గుణం, క్రమబద్ధ పంపిణీ, సమయానుకూల పనులు ఖచ్చితంగా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన నీటి మొత్తం ప్రారంభం నుంచే సరఫరా అవుతుండేలా, వేసవి ఆరంభంలోనే ప్రత్యామ్నాయ యంత్రాలు,



పంపు సెట్లు, రిజర్వ్ ట్యాంక్‌ల స్థితిని ధృవీకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నీటి సమస్యలు ఏర్పడినట్లు నివేదించినప్పుడు 24 గంటల్లోనే స్పందించి, సమస్యను పరిశీలించి నిర్ణయం తీసుకునే విధంగా ఒక స్పెషల్ మోనిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్ష ద్వారా వేసవి కాలంలో కూడా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అవిచ్ఛిన్న పద్ధతిలో శుద్ధమైన తాగునీటిని అందించడానికి తీసుకునే చర్యలపై దృష్టే పెట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మిషన్ భగీరథ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వేదాంతపురం విద్యుత్ సమస్య లపై ఎన్పీడీసీఎల్ ఏడికి సర్పంచ్ విన్నపం

### సమస్యల పరిష్కారానికి అధికారులకు ఏడి ఆదేశం : త్వరలో ఎస్టిమేట్ల ఏర్పాటు



అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో గల అశ్వారావుపేట మండలం వేదాంత పురం గ్రామపంచాయతీలో విద్యు త్ సరఫరాకు సంబంధించిన సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ తోట వెంకటమ్మ ఎన్పీడీసీ ఎల్ ఏడిని కలిశారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను ఈసందర్భంగా అధి కారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఏడి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇ చ్చారు. పనులకు సంబంధించి తగిన ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పా టు మాజీ సర్పంచ్ సోమిని శివశం కర ప్రసాద్, ఉప సర్పంచ్ సంగీత వీర్రాజు, వార్డు సభ్యులు గణప వెంక టలక్ష్మి, గడ్డం మహాలక్ష్మి, తోట వెంకటస్వామి పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులను పూర్తి చేయాలి.

### జులై నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందించాలి
### పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల డి పి ఆర్ లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక ను సమర్పించాలి
### ఉగాది లోగా పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులకు శంకుస్థాపన చేయాలి
### సింగూరు ప్రాజెక్టు సుందరీకరణ, ప్రాజెక్టు పరిరక్షణ పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలి
### సింగూర్ ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తిచేయాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆదేశం.




హైదరాబాద్ ఫిబ్రవరి 4 నేటి శుభోదయ ప్రతినిధి : రాష్ట్ర సచివాలయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, ఈఎన్‌సి లు , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ




రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం డిపిఆర్ లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తంకుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గం లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ శ్రీధర్, ఈఎన్సీలు రమేష్ బాబు, శ్రీనివాస్, టి.శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ శాఖ ఎస్ఈ బి రాజమ్మ, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ఇన్చార్జి ఎస్సీ రఘునాథ్ రావు, ఈ ఈ బీమ్, డిఈ నాగరాజ్, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు

వరంగల్ ప్రతినిధి: నేటి శుభోదయం, మార్చి 4.: వర్ధన్నపేట ఎమ్మెల్యే కర్పన్ నాగరాజు జన్మదిన వేడుకలను బుధవారం ఏనుమాముల మార్కెట్ రోడ్ బాలాజీ నగర్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ జిల్లా పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్, డివిజన్ లోని పలు కాలనీ అధ్యక్షులు పార్టీ శ్రేణుల సమక్షములో హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కే.అర్.నాగరాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.మాట్లాడుతూ.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజల మనిషి అని, నాడు పోలీస్ అధికారిగా నేడు రాజకీయ నాయకుడిగా మూడు సంవత్సరాలు ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ పథకాలను అమలు చేయించడంలో ప్రజల పక్షాన



పోరాడాడని, ప్రజల మన్ననలు పొందిన కేఆర్ ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది ముఖ్యమంత్రికి నియోజకవర్గ సమస్యలను విన్నవిస్తూ, కోట్ల నిధులను నియోజకవర్గానికి తీసుకోవచ్చి అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి




చేస్తున్నాడన్నారు.రాబోయే రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు..ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ వజ్ర కాలనీ అధ్యక్షులు మంచన రాజు, కాంగ్రెస్ పార్టీ సాయి గణేష్ కాలనీ అధ్యక్షులు బుస్స మహేష్, కాంగ్రెస్ పార్టీ మధుర నగర్ కాలనీ అధ్యక్షులు గూడూరు ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీ గణపతి కాలనీ అధ్యక్షులు పోరండ్ల ప్రకాశం, గుడిమల్ల రాజశేఖర్,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.తనపై ఎంతో అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అందరి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలోపయనంలో ముందు ఉంచుతానని అన్నారు.

# సైబర్ జాగ్రుకత దివాస్-జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు..

### సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గం.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.
### సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం..




సంగారెడ్డి జిల్లా మార్చి 4 నేటి శుభోదయప్రతినిధి: సైబర్ నేరాల నుండి విముక్తి కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా సైబర్ జాగ్రుకత దివాస్, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను



నిర్వహిస్తూ.. ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. మార్చి నెల మొదటి బుధ వారాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు తేది: 04.03.2026 నాడు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చు అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఎపికె ఫైల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జె.ఎన్.టి.యు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, డి4సి సిబ్బంది, కళాశాల యువత తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో మున్సిపల్ పనులు: శానిటేషన్ పై దృష్టి




నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని 2,4,5 వార్డుల్లో మురికి కాలువల్లోని పూడికతీత, రోడ్లపై పేరుకున్న చెత్త తొలగింపు పనులు. నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ సిబ్బందితో చేపట్టారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి దుర్వాసన నివారణ చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి ద్వారా తొలగిస్తున్నామని తెలిపారు. అన్ని వార్డుల్లోనూ యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని, ప్రజలు చెత్తను నిర్దేశిత చెత్తబుట్టల్లో వేసి నారాయణఖేడ్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని అన్నారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ఫ్యాడ్ల పంపిణీ



అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో దమ్మపేట మండలం మల్కారం గవర్నమెంట్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు 30 మంది స్కూల్ పిల్లలకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు ద్వారా అందజేయడం జరిగింది. పిల్లలందరూ మం చిగాచదివి పరీక్ష ప్యాడ్లకొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లను దాతల సహాయ సహకా రాలతో అందజేయడం జరిగింది. పరీక్షా ప్యాడ్లు తీసుకున్న పిల్లలందరూ దానధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులందరికీ వారి యొక్క సంతోషాన్ని మనస్ఫూర్తిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల ప్రసాద్, కొనసుత చిట్టిబాబు, రావూ రి వీరయ్య, స్కూల్ సిబ్బంది, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్చార్జ్ గిద్ద కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హోలీ వేడుకలు






కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హోలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజును ఆహ్వానించారు.అక్కడ అధికారులు,సిబ్బంది రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఎస్పీతో కలిసి అధికారులంతా హేమచంద్రాపురం నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు.జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్స్ నందు ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రేపు జాబ్ మేళా నిర్వహణ

### - జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 6న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ హైదరాబాద్ లో ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఫార్మసీ (పిసిఐ) అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 19 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, అలాగే సిఎస్ఎ, జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎస్సెస్సీ, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల 756 నుండి 14 వేల 500 వరకు వేతనం ఉంటుందని తెలిపారు. మొత్తం 322 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉంటాయని, ఉచిత వసతి కల్పించనున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఖమ్మం సాహితీ ఆడబిడ్డ కు ఘన సత్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం సాహితి ఆడబిడ్డలకు ఘన సత్కారం లభించింది. ఇటివల విజయవాడ లో శ్రీశ్రీ కళా వేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యం లో వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా అధ్యక్షులు గాజుల భారతి శ్రీనివాస్ కు 2026 కు గాను మహిళా ప్రత్యేక అవార్డు కీర్తి రత్న ను కత్తి మండ ప్రతాప్, ఈశ్వరి భూషణం, దేవికా రాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నిరంగాలలో మహిళలు అగ్రస్థానంలో ఉంటూ సమాజసేవా, విద్యాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకోంటున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వేంకట స్వామి నాయుడు, కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్,బి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, కాంతేశ్వర్ రావు, జయవాసు, కొంపెల్లి రామయ్య, శైలజ, వసంత, మధు శ్రీ, కందుల సుధాకర్, గుడిసె రాజశేఖర్,శోభనాద్రి, సలాం, హుస్సేన్, వీరభద్రం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక : ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 04 మార్చి 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని సంగాపూర్ మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా



వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు, మతసామరస్యానికి సోదర భావానికి ప్రతీకగా నిలిచే ఈ ఇఫ్తార్ విందులో ఆత్మీయంగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు, ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిలర్లు, బొగ్గుల స్వప్న సురేష్, కప్ప మమతా పోచయ్య, కాముని మురళి, మామిడి శ్రీధర్ , మన్నె రూపా వెంకటేష్, కోట బాబు, కొలిచేలిమి కర్ణాకర్, భవాని, కనకసేన, రొట్టెల శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ జక్కియోదీన్, మాజీ కౌన్సిలర్ గుంటుకు రాజు, బాలమని, శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు స్వామి చారి , మాజీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ , సీనియర్ నాయకులు హైదర్ పటేల్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ స్వామి, సంగాపూర్ వార్డు అధ్యక్షుడు వాజిద్, సదర్ చాంద్ పాషా, మోసిన్, అల్తాఫ్, మాజీ జడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్య తదితరులు ఉన్నారు..

## సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 46 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి రంగం సిద్ధం!

### అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం

### టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

### 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు



హైదరాబాద్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.



హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు.తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన (చీశీఅ ఖశీఎఎబఅఱఅఱష్ఱఎశ్రీవ ణఱంఱషుంవం) బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. మే 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

# ఘనంగా హోళి పర్వదిన వేడుకలు

### బిర్ స్ 5వ వార్డ్ బానోత్ మోహన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: చిగురించే ఆకులు వికసించేపుష్పాలతో వసంత రుతువు ఆగమనంతో ప్రకృతి అంతా రంగు రంగుల పూలతో సయానంద కరంగా ఉంటుంది. మనిషి జీవితంలో కూడా కష్టసుఖాల కలబోత కాని మనిషి జీవితం రంగుల మయం కావాలి అని, ప్రకృతి ఇచ్చేసాంకేతంగా దీనిని చెప్పు కోవచ్చు.రంగు రంగుల పండుగ హోలీ రంగులు చల్లుకుంటూ మండలంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉండే హిందువులు అందరూ ఆనందంగా జరుపుకునే పండుగ హోలీ, హోలీ అంటే అగ్ని, అగ్నితో పునీతమైంది అని ఆ ర్థం.హోలీనే కాముని పున్నం రంగుల పండుగ. వసంత రుతువుడు స్వాగతం పలుకుతూ చేసుకునే పండుగ కాబట్టి దీనిని వసంతోత్సవం అని కూడా అంటారు. ప్రతి సంవత్సరం





ఫాల్గుణ మాసంలో జరుపుకుంటాం. మన భారతీయ సంస్కృతిలో భాగంగా ఎలాంటి పర్వదిన మైనా మండలంలో అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా జరగాల్సిందే. జనవాయి వస్తున్న సాంప్రదాయ పండుగలలో భాగంగా, అన్నివర్గాల ప్రజలు ఆనం దోత్సవాల మధ్య జరుపుకునే సప్తవరణ శోభితమైన.." నిలక్షణమైన పండుగ. వసంత శోభితో రంగుల కేబీ హోలీ పండుగ మంగళవారం హోలీ వేడుకలు మండలంలో అంబరాన్నంటాయి. ఉదయం నుండే చిన్నారులు, పెద్దలు..మహిళలు, పురుషులు భేదం లేకుండా, కుల మతాలకు అతీతంగా వివిధ రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు.యువకులు బైకులు మీద తిరుగుతూ రంగులుచల్లు కుంటూ స్నేహితుల వద్దకువెళ్లి శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. కాలనీలోని ప్రధాన కాడళ్ల వద్దకు కాలనీవాసులు చేరు కొని రంగులు చల్లుకున్నారు. పెదతాండ 5వ వార్డ్ చిన్నారులకు అవధులు లే కుండా పోయింది. ఈ ఫెస్టివల్ను కామ దహనం లేదా కాముడి పౌర్ణమి అని కూడా పిలుస్తారు. ఉదయం ఆరు గంటం నుండి.. హోలీ వేడుకలతో మండ లం మొత్తం రంగుల మయంగా మారిపోయింది. వాడవాడలా హోరీ సంబరాలు ఘనంగా జరిగాయి. అదే విధంగా రాధాకృష్ణుల కళ్యాణం దినోత్సవం పుర స్కరించుకొని మండల పరిధిలోని దేవాల యాలలో అభిషేక కార్యక్రమాలు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బానోత్ మోహన్, రవి,సైదులు చిన్నారులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

## భక్తుల ఇంటి వద్దకు తలంబ్రాలు చేరవేసే కార్యక్రమనికి టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ శ్రీకారం

### డిపో మేనేజర్ శ్రీ పి ఉపేందర్




సంగారెడ్డి జిల్లా మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి : భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం తేదీ 27.03.2026 న ఈ వేడుక జరుగుతున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ సహకారంతో భక్తుల ఇంటి వద్దకు తలంబ్రాలు చేరవేసే కార్యక్రమనికి టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ శ్రీకారం చుట్టింది. తలంబ్రాల పాకెట్స్ పొందలనుకొనే భక్తులు www.tgsrtclogistics.co.in ద్వారా లేదా లాజిస్టిక్స్ కౌంటర్ లో మరియు ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ద్వారా ఒక ప్యాకెట్ ధర రూ.151/- చెల్లించి బుక్ చేసుకోవచ్చు అని సంగారెడ్డి డిపో మేనేజర్ శ్రీ పి ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఈ క్రింది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ నెంబర్లను సంప్రదించగలరు. సంగారెడ్డి డిపో -:9154298652, జోగిపేట్ -:8501091966,9063461216 సదాశివపేట -:7013287369 ఆర్ఎం ఆఫీస్ --:9154298674 డిపో మేనేజర్ సంగారెడ్డి

## త్రివేణి లో ఘనంగా ఫన్ ఫెస్ట్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని స్థానిక విద్యాసంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు ఫన్ ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు . ప్రతి ఒక్కరూ తమ గమ్యం చేరే వరకూ సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అది నెరవేరే వరకూ విశ్రమించకుండా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షత వహించిన కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పిల్లలందరూ వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి ఉండాలని అప్పుడే వారు కోరుకున్న గమ్యాన్ని చేరుకుంటారని, పిల్లలకి ఈ ఫన్ ఫెస్ట్ లాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వాళ్లలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం లో త్రివేణి ఎప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా విద్యార్థిని విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెంట్ అవార్డులు, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకు మమెంటోస్ ఇచ్చి అభినందించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి. పిల్లల ప్రదర్శనలను తిలకించి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, సి ఓ అడ్మిన్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దత్తాత్రే కాలనీలో కామ దహన వేడుకలు





నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల గాంధీ చౌక్ వద్ద దత్తాత్రేయ కాలనీవాసులు సోమవారం రాత్రి 8:55 గంటలకు హోళి పండుగ సందర్భంగా మహాత్మ గాంధీ ముందర నడివీధిలో కట్టెలు పేర్చి సంప్రదాయ పద్ధతి ప్రకారం కామదహనం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముత్యాల మహేష్ కుమార్ (టీచర్) ముత్యాల సురేష్ కుమార్, సారంగ్, బాలాజీ, శంకర్ ప్లైవుడ్ నారాయణ్ సింగ్, వడ్ల.జ్ఞానేశ్వర్, కమ్మరి మల్లన్న, పూజారి శంకరప్ప, శివయ్య స్వామి పుజారి ముత్యాల కిశోర్ కుమార్,వడ్ల రాములు, కలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ గ్రామంలో రంగుల సందడి - హోళీ సంబరాలు



నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం పరిధిలో ఉన్న బోరంచ గ్రామంలో హోళీ పండుగ సందర్భంగా మంగళవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామస్తులు,యువత,యువకులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను జరుపుకున్నారు.వాడవాడలా రంగుల హోరతులతో,రకరకాల కలర్స్ చల్లుకుంటూ, పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ గ్రామమంతా హోళీ సంబరాలతో కళకళలాడింది. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఒక్కటిగా కలిసి పరస్పరం రంగులు చల్లుకుంటూ స్నేహసౌహార్దాలను పంచుకున్నారు.గ్రామంలో ఎక్కడ చూసినా ఆనంద కిలకిలారావాలు మార్మోగాయి.అనంతరం గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అందరినీ ఆశీర్వదిస్తూ, ఐక్యత మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీకగా హోళీ పండుగను జరుపుకోవాలని సూచించారు.గ్రామంలోని ప్రతి కుటుంబానికి హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో హోలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వార్డ్ మెంబర్లు, గ్రామ యువకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచే గ్రామంలో రంగుల సందడి ప్రారంభమై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.సర్పంచ్ బుడ్డోళ్ళ రాజు మాట్లాడుతూ.. హోలీ పండుగ స్నేహం, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి, సఖ్యతలు నెలకొనాలని ఆకాంక్షించారు. యువత ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయ పద్ధతుల్లో పండుగను జరుపుకోవడం విశేషం. గ్రామంలోని ప్రధాన వీధుల్లో యువకులు నృత్యాలు చేస్తూ పండుగకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. హోలీ వేడుకల ద్వారా గ్రామ ప్రజల మధ్య స్నేహబంధాలు మరింత బలపడ్డాయని పెద్దలు తెలిపారు. రంగుల పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో హోలీ పండుగ ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది.

# ఉరడీ దంపతులకు ఘన సన్మానం

## ఎల్లప్పుడూ పేదలకు అందుబాటులో ఉంటాం


## – సీపీఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ ఇటీవల జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో 31 వ వార్డులో ఘన విజయం సాధించిన సీపీఎం కౌన్సిలర్ ఉరడీ హైమావతి,సీపీఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి దంపతులను బుధవారం ఆదిత్య నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ హైమావతి గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆదిత్య నగర్ కాలనీవాసులకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. కాలనీ వాసులకు ఎల్లవేళలా ఏ సమస్య వచ్చినా సీపీఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.తన ఊపిరి ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య నగర్ వాసులు నారపాటి రమేష్,బీరెల్లి అశోక్ రెడ్డి,శంకర్,ఫణి,రాజు,మురళి,కాలనీ మహిళలు నారపాటి నాగేంద్ర,లక్ష్మి,బీరెల్లి రేణుక,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# హోలీ పండగ జాతర వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి




నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మండల పరిధిలోని మీట్య నాయక్ తండా గ్రామపంచాయతీ చెందిన కాలు మహారాజ్ ఆధ్వర్యంలో మంగళవారం హోలీ పండగ జాతర మహోత్సవం వేడుక లో పాల్గొని మహా రాజ్ ఆశీస్సులు తీసుకొని జాతరకు విచ్చేసిన భక్తులు వారి కుటుంబ సభ్యులకు హోలీ పండుగ జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కాలు మహారాజ్ గారికి శాలువాతో ఘనంగా సన్మానించరు. వారితో నెహ్రూ నాయక్. నర్సింగ్ సర్పంచ్ లు. పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ . బీ రాజు కౌన్సిలర్. ప్రకాష్ రాథోడ్ జిల్లా దిశా కమిటీ సభ్యులు. కిషన్ రాథోడ్.ఖేడ్ బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ . సురేష్. విష్ణు రాథోడ్,దేవి దాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న

## – ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్టోళ్ళ సంజీవరెడ్డి

## బ్రహ్మ , విష్ణు,మహేశ్వరుని ప్రతిరూపమే దత్తాత్రేయుడని ఎమ్మెల్యే అన్నారు





నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి వడ్ల జ్ఞానేశ్వర్ : నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ ఆలయంలో మంగళవారం ఉదయం 10:00గంటలకు ఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నారు. హోలీ పండుగ సందర్భంలో ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకుడు సాయి స్వామి ప్రత్యేక పూజలు, అర్చన, మంగళహారతి నిర్వహించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువా సమర్పించి ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..హోలీ పండుగ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందకరమని, భక్తులకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని, నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కలగాలని స్వామివారికి ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భగవద్గీత పారాయణులు దత్తప్ప సౌకరి, మహాశెట్టి కాశీనాథ్ పటేల్, ముత్యాల మహేష్ కుమార్ (ఉపాధ్యాయుడు), మహాశెట్టి శివలింగ పాటిల్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మయ్య, వడ్ల జ్ఞానేశ్వర్, మనోహర్, నర్సప్ప (ఉపాధ్యాయుడు), సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## 24 వారాల పరిమాణం గల గర్భాశయ ఫైబ్రైడ్ తొలగింపు



గజ్వేల్, 04 మార్చి 2026 : **(నేటి శుభోదయ):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన విజయాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన 43 ఏళ్ల మహిళ గర్భాశయంలో పెరిగిన భారీ ఫైబ్రైడ్ (లియోమయోమా)ను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. బాధిత మహిళ 24 వారాల గర్భం అంత పరిమాణం (సుమారు 13/11/10 సెంటీమీటర్లు) ఉన్న పెద్ద గర్భాశయ కణితతో బాధపడుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మైపాల్, డాక్టర్ సతీష్ కుమార్ మరియు నర్సింగ్ సిబ్బందితో కూడిన బృందం ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించి కణితను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ ఫైబ్రైడ్లు సాధారణమే అయినా, ఇంత పెద్ద పరిమాణంలో ఉండటం అరుదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి, బరువుగా ఉండటం. తరచుగా మూత్ర విసర్జన మరియు వెన్నునొప్పి. సంతానలేమి లేదా పదేపదే గర్భస్రావాలు అవ్వడం, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ అభినందించగా, రోగి బంధువులు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్లకు మద్యం అమ్ముతున్న వైన్ షాప్ యాజమాన్యం



నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని రాయిపల్లి రోడ్డు గల శ్రీ రేణుక వైన్ షాప్ యాజమాన్యం మైనర్ బాలురకు మద్యం అమ్ముతున్నారు. 21 ఏళ్ళు నిండిన వారికి మాత్రమే మద్యం అమ్మబడును అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్న నిబంధనలను తుంగలో తొక్కి మంగళవారం హోలీ పండగ సందర్భంగా బైక్ లపై మద్యం కాటన్లు తరలిస్తున్నారు. కాగా టు వీలర్ స్కూటీ వెహికల్ నెంబర్ యా 15 ఖీ ఎ2005 మైనర్లకు మద్యం విక్రయించారు. అదే విదంగా ఎం.ఆర్. పి ధరలకే మద్యం అంటూ బాటిల్ పై రూ. 10 రూపాయలు అదనంగా తీసుకుంటూన్నారు.

# అన్నదాతకు ఇబ్బందులు ఐదు నెలలుగా మూతపడిన పశువైద్యశాల!

## తాళం వేసిన ఆసుపత్రి

## ప్రాణాలు కోల్పోతున్న పశువులు – అధికారుల నిర్లక్ష్యంపై రైతు ఆవేదన

## రైతు గోడు వినేవారెవరు పశువుల ప్రాణలను కాపాడేదెవరు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 04 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామ పశువుల ఆసుపత్రి గత ఐదు నెలలుగా సేవలకు నోచుకోకపోవడంతో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడి పశువులు, జీవాలే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు ఈ ఆసుపత్రి మూతపడటం 'గోరుచుట్టుపై రోకలిపోటు'లా మారింది. గ్రామంలోని రైతులు తమ జీవనోపాధి కోసం లక్షల రూపాయల అప్పులు చేసి ఆవులు, గేదెలు, మేకలు మరియు కోళ్లను కొనుగోలు చేశారు. అయితే, మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల ఈ జీవాలు రకరకాల రోగాల బారిన పడుతున్నాయి. రోగాల బారిన పడిన మూగజీవాలను ఆసుపత్రికి తీసుకెళ్తే, అక్కడ తాళం దర్శనమిస్తుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. సరైన సమయంలో వైద్యం అందక పశువులు మృత్యువాత పడుతుండటంతో రైతులు భారీగా ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. గత ఐదు నెలలుగా ఆసుపత్రి తెరుచుకోకపోవడంపై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని రైతులు పెంటనోల భూషణ్, కె రవి, ఎన్ ఉపేందర్, ఎన్ గణేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు కుమార్ మాట్లాడుతూ.. "మేము పశువులనే నమ్ముకుని బతుకుతున్నాం. రోగం వస్తే ప్రైవేట్ డాక్టర్లను పిలిపించే స్తోమత మాకు లేదు. ఐదు నెలల నుంచి ఆసుపత్రి మూతపడి ఉంటే అధికారులు ఏం చేస్తున్నట్టు? మా పశువులు చనిపోతుంటే మా బతుకులు ఎలా సాగాలి?" అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ఇన్ముల్ నర్వ గ్రామ పశువైద్యశాలను పునరుద్ధరించాలని, శాశ్వత వైద్యుడిని నియమించి తమ జీవాలను కాపాడాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# శ్రీ సరస్వతి శిశు మందిర్ 44.వ వార్షికోత్సవానికి ఖేడ్ ఎమ్మెల్యే కు ఆహ్వానం



నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రముఖ విద్య సంస్థ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈ నెల 7 వ తేదీన పాఠశాల యొక్క 44.వ వార్షికోత్సవానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, 9.వ వార్డు కౌన్సిలర్ బాణ పురం రాజు, మాజీ ఎంపీటీసీ ముంతాజ్, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

# చంద్రగ్రహణం వేల.. నారాయణఖేడ్ లో మహా అద్భుతం



నారాయణఖేడ్ మార్చి 4 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని రాయిపల్లి రోడ్డు గల మహాశెట్టి కాశీనాథ్ పటేల్ స్వగృహంలో మంగళవారం చంద్రగ్రహణం వేళ ఒక అరుదైన దృశ్యం ఆశ్చర్య పరిచింది.తాంబాలంలోని కొద్దిపాటి నీళ్లలో రోకలిని నిలబెట్టగా, అది ఎటువంటి ఆధారం లేకుండా నిటారుగా నిలిచింది. గ్రహణ సమయంలో ఉండే ప్రత్యేక శక్తి వల్లనే రోకలి ఇలా నిలబడిందని, గ్రహణం వీడగానే అది తనంతట తానుగా కింద పడిపోతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వింతను చూసేందుకు స్థానికలు చూడటానికి తండోపతుండగా తరలి వచ్చి వీక్షిస్తున్నారు.

# ప్రమాద ఘటనకు బాధ్యులెవ్వరు..!

## గురుకుల విద్యార్థి గల్లంతులో నిర్లక్ష్యం ఎవరిది.!

## చెరువులో పడిన విద్యార్థి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో గాలింపు.!



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 04 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువుకుంటున్న రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు గద్వాల జిల్లా ఐజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు షాద్ నగర్ పరిధిలోని నేషనల్ హైవే పక్కనే ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ సంక్షేమ గురుకుల వసతి గృహంలో తన చదువును కొనసాగిస్తున్నాడు మంగళవారం నాడు హోలీ సందర్భంగా సెలవు ఉండడంతో నలుగురు విద్యార్థులతో కలిసి చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లిన రాజు ఇప్పటి వరకూ తిరిగి బయటకు రాలేదు దీంతో పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు నిర్లక్ష్యం ఎవరిదో కానీ డిగ్రీ చదువుతున్న విద్యార్థి చెరువులో గల్లంతు కావడంతో విద్యార్థి తల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి..



# పేద కుటుంబానికి సొంతింటి సంతోషం

## బిసర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా గృహ ప్రవేశం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామ పరిధిలోని బాల్య తండాలో పేద కుటుంబానికి సొంతింటి కల నిజమైంది. ఉడ్తవత్ తులసి, కిషన్ నాయక్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును గ్రామ సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల గృహ అవసరాలను ముఖ్యంగా గుర్తించి ఇళ్ల మంజూరులో వేగం తీసుకువచ్చిందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి సొంతింటి సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. ఇంకా అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి త్వరలోనే మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.తులసి, కిషన్ నాయక్ దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడ్యవత్ రవి నాయక్, మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని దంపతులను అభినందించారు.



# వెంచర్ ప్రహరీ గోడ కూల్చివేత పై కేసు నమోదు

## 13 మందిపై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు

## కాంగ్రెస్ నాయకుడు రాజు గౌడ్, శివ కుమార్ తదితరులపై కేసు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 04 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో ఆర్సిడో లారెల్ స్ప్రింగ్ వెంచర్ ప్రహరీ గోడను అమానుషంగా కూల్చిన ఘటనలో షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. రియల్ ఎస్టేట్ వెంచర్ లో అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యంగా గోడ కూల్చారని ఆర్సిడో లారెల్ స్ప్రింగ్ వెంచర్ యజమాని మిట్టపల్లి యాదగిరి స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని బాధితుడు మిట్టపల్లి యాదగిరి తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్ పల్లి శివారులో సర్వే నంబర్ 529పి, 530పి, 554పి, 556పి, 557పి, 558పిలో ఎల్ పి నెంబర్ 000052/ఎల్ఓ/2020 ప్రకారం హెచ్ఎండిఏ, రేరా అనుమతులతో 28 ఎకరాల విస్తీర్ణంలో ఆర్సిడో లారెల్ స్ప్రింగ్స్ వెంచర్ ను ఏర్పాటు చేశారు. బహిరంగంగానే వెంచర్ లోని ప్లాట్లను వినియోగదారులకు కొన్నేళ్ల క్రితమే విక్రయాలు జరిగాయి. స్థానిక రాజకీయ కారణాలో లేక అక్రమ సంపాదన లక్ష్యంగానో తెలియదు కానీ మా వెంచర్ కు సంబంధం లేని 534 సర్వే నెంబర్లో బి. శివకుమార్ అనే వ్యక్తి తనకు భూమి ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకుడు రాజు గౌడ్ తోపాటు అందరూ 13 మంది కలిసి మా వెంచర్ లోనికి ప్రవేశించి దౌర్జన్యం చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంచర్ గోడలను ధ్వంసం చేసిందే గాక ఆ వీడియోలను తనకే పంపించి వార్నింగ్ ఇచ్చారని తనను డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేశారని బాధితుడు మిట్టపల్లి యాదగిరి మీడియాకు తెలిపారు. గోడను అక్రమంగా కూల్చి అక్కడ ఉన్న ప్లాట్ల స్థలం తనకు చెందినదని శివ కుమార్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వెంచర్లో శివ కుమార్ కు చెందిన భూమి లేదని ఎన్ని సార్లు చెప్పినా వినకుండా దౌర్జన్యం ప్రదర్శించారన్నారు. శివకుమార్ చెబుతున్నట్లు నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ చేసి అమ్ముకునే దౌర్భాగ్యం తనకు లేదని, ప్రభుత్వ నిబంధనలు అన్ని పాటిస్తూనే అన్ని శాఖల అధికారుల నుండి అనుమతులు పొందిన తర్వాతే దర్జాగా ప్రహరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం తనను బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఒకే ఒక కారణంతో ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని.. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. తనకు సంబంధించిన వెంచర్ ప్రహరీని కూల్చిన రాజు గౌడ్, రామకృష్ణ, గుడాల భాస్కర్ గౌడ్, ఆలోని పల్లి రాజు, గుడాల శ్రీశైలం, బోడోల్ల శివకుమార్ గంగపురి జంగయ్య, గంగాపూర్ యాదగిరి, కొండి అశోక్, చెన్నయ్య, గుడిసె గిరి, గంగపురి రమేష్, గంగపురి చిన్న చంద్రయ్యతో పాటుగా ప్రహరీ గోడ ధ్వంసం చేయడానికి ఉపయోగించిన వాహనంపై కేసు నమోదు చేశారనీ బాధితుడు తెలిపారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో హోలీ పండుగలో సంబరాలు

## హోలీ హోలీల రంగా హోలీ చమ్మకేలీ హోలీ

## ఐక్యంగా ఉంటే దేశాన్ని ఏ శక్తీ ఆపలేదు..

## మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

## మున్సిపాలిటీలో ఘనంగా హోలీ వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 04 : దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఐక్యంగా ఉంటే ప్రపంచంలోని ఏ శక్తీ కూడా మన దేశం అభివృద్ధి చెందకుండా ఆపలేదని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ నివాసంలో హోలీ హోలీల రంగా హోలీ చమ్మకేలీ హోలీ.. అంటూ మహిళలు పెద్ద ఎత్తున మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ నివాసంలో చైర్ పర్సన్ తో కలిసి మహిళలు భారీ ఎత్తున హోలీ సంబరాలు చేశారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. ఏ ఒక్కరూ మన సంప్రదాయాలను అడ్డుకోలేకపోయారని అన్నారు. పండుగల పరంపరం, సాంప్రయాదాలు కొనసాగుతూనే వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వెల్జాల్ లో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

## హోలీ సంబరాల్లో డప్పు కొడుతూ..తీన్మార్ స్టెప్పులు







నేటిశుభోదయ:తలకొండపల్లి : దేశ వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి.రంగుల పండుగను ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంల్లో ప్రజలుఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ 'హోలీహై'అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ప్రజలతో కలిసి గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. నేతలు, ప్రముఖులు, నాయకులు హోలీ సంబరాల్లో పాల్గొని, డప్పు కొడుతూ.. తీన్మార్ స్టెప్పులు వేశారు. గ్రామ యువకులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు శివ విజయ్ కుమార్ గుప్తా ,అంబాజీ, వానరాసి వెంకటేష్,గోపాల కృష్ణ, అశోక్ గుప్తా, రాజు గుప్తా,శివ కృష్ణ,శ్రీను గుప్తా, ప్రభాకర్ గుప్తా, బుచ్చయ్య గుప్తా, మోహన్ గుప్తా,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,రవి, జెగ్గయ్య, అశోక్,నగేష్, రమేష్,శ్రీనివాస్,యుగంధర్, శంకర్,లింగం,గట్టు రాఘవేందర్,శ్రీకాంత్, విజయ్ కుమార్,సుదర్శన్,కృష్ణ,శ్రీను,రాధ కృష్ణ,తిరుపతి, ఆంజనేయులు,శేఖర్,రవి,రాము,మణికంఠ, లక్ష్మీన్,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రుల చిత్రాలపై అనుచిత ప్రచారం ఖండనీయం

## – మహేశ్వరం బీజేపీ అధ్యక్షుడు యాదిష్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 04:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నాగారం గ్రామానికి చెందిన ఒక యువకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మరియు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు చిత్రాలను అసభ్యంగా,అనుచితంగా మార్పులు చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్రంగా ఖండనీయమని మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు యాదిష్ పేర్కొన్నారు.దేశాన్ని ప్రతినిధ్యం వహించే నాయకుల ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో చేసే ఇలాంటి చర్యలు దేశ గౌరవంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన అన్నారు.ఇది కేవలం వ్యక్తిగత అవివేకం మాత్రమే కాకుండా,దేశ ప్రతిష్టను దెబ్బతీయే చర్య అని అభిప్రాయపడ్డారు. స్వేచ్ఛ అనేది దేశాన్ని అవమానించడానికి లైసెన్స్ కాదని,సోషల్ మీడియా వ్యక్తిగత వికృతాలకు వేదిక కాదని స్పష్టం చేశారు. ఎవరు చేసినా,ఏ మతానికి చెందిన వారైనా సరే చట్టం ముందు అందరూ సమానమని పేర్కొన్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, సమాజంలో విద్వేషం రేపే మరియు దేశ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు.దేశ గౌరవంపై ఆటలాడే ప్రతి ఒక్కరికీ చట్టపరమైన సమాధానం తప్పదని మహేశ్వరం మండల బీజేపీ తరపున స్పష్టం చేశారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## పేదలకు అండగా పువ్వాడ పౌండేషన్ : పువ్వాడ నరేన్ రాజ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదలకు అండగా పువ్వాడ ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోదరుడు పువ్వాడ ఉదయ్ కుమార్ తనయుడు పువ్వాడ నరేన్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం వెలుగుమట్ల బుడాన్ భూముల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రతి రోజు భోజనం, మంచినీటి సౌకర్యాలు కల్పిస్తూ పువ్వాడ పౌండేషన్ అండగా ఉంటుంది అని నరేన్ రాజ్ తెలిపారు. మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ రాజ్ పేదవారికి భోజనం వడ్డించారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు భోజన ఏర్పాట్లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, మహిళ నాయకురాలు కొల్లు పద్మ, నాయకులు బోజెండ్ల రామ్మోహన్,ఖయ్యుమ్, ప్రచార కార్యదర్శి షకీనా, ఆరెంపుల వీరభద్రం, వీరేందర్ గౌడ్, వెంకట్,ఉస్మాన్, సతీష్,తిరుమల్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఐడియాస్,సద్గురువు సాయి,అమ్మ ఆశ్రమం,శ్రీ రమణ మహర్షి ఆశ్రమం లకు,కూరగాయలు,ఆకుకూరలు వితరణ




ఎన్టీఆర్ జిల్లా,మార్చి04(నేటి శుభోదయ):రైతు బజార్,రైతులు కూరగాయలు ఆకుకూరలు వితరణ, తిరువూరు రైతు బజార్ లో కూరగాయల వ్యాపారులు, గోదా కేశవ 19 వ వార్డు టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో తిరువూరులోని అనేక ఆశ్రమాలు, ఐడియాస్,సద్గురువు సాయి,అమ్మ ఆశ్రమం,శ్రీ రమణ మహర్షి ఆశ్రమం లకు, కూరగాయలు,ఆకుకూరలు వితరణ చేశారు.వితరణ చేసిన దాతలు,గోదా కేశవ, వేముల శిరీష,గోదా హరికృష్ణ,ఈడే మధుబాబు,షేక్ యాకోబు,ఎం జ్యోతి,కొర్రముట్ల కొండ,పామర్తి గోపి, షేక్ మౌలాలి,టి సంగమేశ్వర రావు,ఏ శ్రీనివాస్ రావు, టి రాజా, వీరాస్వామి,ఆదిలక్ష్మి,గాడిచర్ల మారేశ్వర రావు, తిరువూరులోని ఆశ్రమం లకు, అన్నదానం నిమిత్తము టమాటాలు,బంగాల దుంపలు,మిర్చి, సొరకాయలు, వంకాయలు దానము చేశారు.సాయి సద్గురు వికలాంగుల ఆశ్రమం నిర్వాహకులు వెంకటేశ్వర్లు అమ్మ ఆశ్రమం నిర్వాహకులు రవిచంద్రన్ ఐడియాస్ ఆశ్రమం నిర్వాహకులు భగవాన్ శ్రీ రమణ మహర్షి ఆశ్రమం నిర్వాహకులు మణిరత్నం కూరగాయల దాతలకు ధన్యవాదములు తెలిపినారు.డైరెక్టర్ శౌరి,ఐడియాస్ స్టాఫ్,కేసరి రాజేశ్వరి,బొగ్గుల కోటి రెడ్డితెలిపారు.

## సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా కళాశాల, ఖమ్మం లో మహిళా సాధికారత విభాగం, సైబర్ క్రైమ్ పోలీస్ విభాగం, ఖమ్మం వారు సంయుక్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బానోత్ రెడ్డి మాట్లాడుతూ చాలా మంది అమాయక ప్రజలు సైబర్ నేరాలకు లోనయి బాధపడుతున్నారని ప్రతి ఒక్కరికి ఈ నేరాలపై అవగాహన అత్యవసరం అని అన్నారు.సైబర్ క్రైమ్ విభాగపు ఎస్సై ఎం విజయ్ కుమార్ వివిధ రకాల సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏజే రామారావు, మహిళా సాధికారత, అంతర్గత ఫిర్యాదుల విభాగ కన్వీనర్ సావిత్రి, అధ్యాపకులు డాక్టర్ అశోక్,శ్రీ పి. శ్రీను సూర్యలక్ష్మి, శైలజ సాగరిక, దీప్తి తదితరు లు పాల్గొన్నారు.




## "రంగుల మాయంగా మారిన నర్కూడ గ్రామం

### రకరకాల రంగులతో చల్లుకొని బ్యాండ్ మేళాలతో నృత్యాల నడుమ ఘనంగా హోలీ పండుగ సంబరాలు



రాజేంద్రనగర్,మార్చి 4 (నేటి శుభోదయ):శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో బుధవారం హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కులమత బేధం లేకుండా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ అందరూ సామూహికంగా వివిధ రకాల రంగులను వేసుకుంటూ పండుగ వైభవంగా జరుపుకున్నారు.హోలీ పండుగ పర్వదినాన్ని యువతి యువకులు చిన్నారులు,తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు రాజకీయ నాయకులు భేద భవం లేకుండా అందరూ సామూహికంగా బ్యాండ్ మేళాలతో డీజే సౌండ్ ల మధ్య నృత్యాలు చేస్తూ వివిధ రకాల ప్రకృతి సహజ రంగులను వేసుకుంటూ అలింగం చేసుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రహదారి రంగుల మయంగా మారి పండుగ వాతావరణం నెలకొంది.

## ఏకలవ్య విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలిని

### పిడిఎస్యు నాయకులు డిమాండ్.




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ) మార్చి 04.: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి మృతిపై వివరలు సేకరించడనికి ప్రగతి శీల ప్రజస్వామ్య విద్యర్థి సంఘం (ॻणॼख) నాయకులు ఏకలవ్య పాఠశాలకు వెళ్లడం జరిగింది. విద్యర్థులతో మాట్లాడే అవకాశం ఇవ్వకుండ పాఠశాల అధికారులు అడ్డుకున్నరు. విద్యర్థి మృతిపై ఆందోళన వ్యక్తం చేస్తు అక్కడి విద్యర్థులు ధర్నా చేపట్టరు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ మాట్లాడుతూ, ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ లో 9వ తరగతి విద్యార్థి నిన్న ఉరి వేసుకుని మృతి చెందడం జరిగిందన్నారు. విద్యార్థి మృతిపై విద్యార్థి తల్లిదండ్రులు అక్కడి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ హాస్టల్లల్లో విద్యర్థులు ఆత్మహత్యతోనో, అనుమానస్పదంగానో చనిపోతున్నరన్నరు. కాని ప్రభుత్వం నుండి నివారణ చర్యలు సమగ్రంగా లేవన్నరు. ఇప్పటికైన అన్ని గురుకుల రెసిడెన్షియల్ విద్యసంస్థల్లో కౌన్సిలర్లను ఏర్పటు చేయలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థల ఆత్మహత్యల ఘటనలు ప్రభుత్వ స్కూల్లల్లోనూ జరగడం బాధకరమన్నరు. ఈ ఘటనలకు శాస్త్రీయ పద్ధతుల్లో నివారణ చర్యలు ఆలోచించాలన్నరు. మృతి చెందిన విద్యర్థి కుటుంబన్ని ఆర్థికంగా ఆదుకోవలనీ, సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండ చర్యలు తీసుకోవలని జిల్లా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్న, నవీన్, జీవన్ లు పాల్గొన్నరు.

## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అశ్వరావుపేట, నేటి శుభోదయం ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం, అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట ఆధ్వ ర్యంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం మల్లాయిగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటుసాగిన ఈశిబిరం గ్రామాభివృద్ధి, విద్యార్థుల సేవా స్ఫూర్తి, సామాజిక బాధ్యతలను ప్రతి బింబించింది. కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ సభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందిం చారు. సేవే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ శిబిరం ఈ శిబిరంలో భాగంగా విద్యా ర్థులు మల్లాయిగూడెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వేలు నిర్వహిం చారు. గ్రామంలోని తాగునీటి సమస్యలు, వ్యవసాయ పరిస్థితులు, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సమ స్యలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. శుభ్రత కార్యక్రమాలు నిర్వహించి పల్లె పరిసరాలను శుభ్ర పరిచారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత వ్యక్తిగత ఆ రోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ తాను కూడా ఒకప్పుడు ఎన్ ఎస్ఎస్ వాలంటీర్గా పనిచేసిన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. "విద్యతో పాటు సేవా భావం కూడా అవసరం. శిబిరం ముగిసిన తర్వాత కూడా సమాజానికి తోడ్ప డే దృక్పథాన్ని అలవర్చుకోండి"అని సూచించారు. యువత సమాజ మార్పుకు ముందుండాలని గ్రామాభి వృద్ధి కోసం విద్యార్థులు చూపిన చొరవ అభినందనీయమని పేర్కొ న్నారు.ప్రతిభకు గుర్తింపు గణతంత్ర దినోత్సవ పరేడ్లో పాల్గొన్న ఎన్ఎ స్ఎస్ వాలంటీర్ కావ్యను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. ఆమె ప్రతిభను కొనియాడుతూ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అభిలషించారు. వ్య వసాయ సాంకేతిక ప్రదర్శనలు శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులు




ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై స్టాల్స్ ఏర్పాటు చేశారు. సేంద్రీయ వ్యవసాయం, పంటల మార్పిడి విధానం, నీటి సంరక్షణ పద్ధతులు, మట్టి పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలను రై తులకు వివరించారు. రైతులు విద్యార్థులతో చర్చలు జరిపి పలు సందేహాలను నివృత్తి చేసుకున్నా రు. సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు గ్రామ ప్రజల కోసం సందేశాత్మక సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ము ఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రదర్శించిన నాటకం గ్రామ ప్రజలను ఆలోచింపజేసింది. యు వత దారి తప్పకుండా ఉండాలనే సందేశాన్ని బలంగా తెలియజేశారు. అలాగే బాల్య వివాహాల నిరోధం పర్యావరణ పరిరక్షణ విద్య ప్రాము ఖ్యత వంటి అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. సమగ్ర నివేదిక సమర్పణ శిబిరం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలపై అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ సమగ్ర నివేదికను ఎమ్మెల్యేకు అందజేశారు. గ్రామ సర్వే ఆధారంగా మల్లాయిగూడెం గ్రామానికి అవసరమైన మౌలిక వసతులపై వివరా లు అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని గ్రామస్తులకు హామీఇచ్చారు. నిర్వా హకులకు అభినందనలు తెలిపారు . ఈ కార్య క్రమాన్ని సర్పంచ్ సంగం వెంకటమ్మ, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డా. ఝాన్సీ రాణి, డా. శ్రీజన్ సమన్వయంతో విజయవంతంగా నిర్వ హించారు. కళాశాల సిబ్బంది విద్యార్థుల కృషిని ప్రశంసించారు. గ్రామ రైతులు, పెద్దలు కూడా విద్యార్థుల సేవా కార్యక్రమా లను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. గ్రామస్తుల కృతజ్ఞత గ్రామ ప్రజలు విద్యార్థులు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలు నిర్వహించాలని కోరారు. మొత్తంగా ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడమే కాకుండా గ్రామాభివృద్ధికి పునాది వేసిన కార్యక్రమంగా నిలిచింది. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జరిగిన ఈ ముగింపు కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.

## బలవంతపు భూసేకరణ అన్యాయం

### నేవీ ఆయుధ డిపో నిర్మాణానికి మా భూములు ఇవ్వలేం
### నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలి
### బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా త్వరలో రిలే దీక్షలు
### బాధిత రైతులు ప్రజల సదస్సు తీర్మానం




కొయ్యలగూడెం, (బోడిగూడెం ), నేటి శుభోదయ ::: బలవంతపు భూసేకరణ అన్యాయమని,నేవీ ఆయుధ డిపోకు మా భూములు ఇవ్వలేమని, ఆయుధ డిపో నిర్మాణ ప్రతిపాదన




విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడిగూడెంలో జరిగిన రైతు సదస్సు డిమాండ్ చేసింది. బుధవారం బోడిగూడెంలోని రామాలయం వద్ద నేవీ ఆయుధ డిపోకు బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా జరిగిన సదస్సుకు పోరాట కమిటీ నాయకులు సంసాని కిషోర్ అధ్యక్షత వహించారు. బలవంతపు భూసేకరణ పై త్వరలో రిలే దీక్షలు చేపట్టాలని సదస్సు తీర్మానించింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. పచ్చని పంట భూములు ధ్వంసం చేస్తే ఇక్కడ రైతులు, ప్రజల జీవితాలు నాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు వాస్తవాలు మాట్లాడాలని కోరారు. నేవీ ఆయుధ డిపో పేరుతో ఇచ్చిన ప్రాజెక్టు రిపోర్ట్ లో వాస్తవ విషయాలు ఉన్నాయని చెప్పారు. ఈ డిపో నిర్మాణం జరిగితే ఆ పరిధిలో కొత్తగా నిర్మాణాలు చేయడానికి ఉన్నదని, ప్రజలకు పెద్దగా ఉపాధి వచ్చే పరిస్థితి కూడా లేదని, ఆయుధ డిపో చుట్టూ ఉన్న భూములు విలువ పడిపోతుందని చెప్పారు. అబద్ధాలు, అవాస్తవాలతో రైతులను, ప్రజలను మోసం చేయడం తగదన్నారు. ఈ ప్రాంతంలో భూములను బాగు చేసుకుని ఉద్యాన,వ్యాపార,ఆహార పంటలను రైతాంగం పండిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నీటిపారుదల సౌకర్యం ఉన్న ఈ భూములు నాశనం చేయడం అన్యాయమని విమర్శించారు. ఆయుధ డిపో నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. పంటలు పండని ప్రాంతాలలో నిర్మాణం చేయాలని కోరారు. బలవంతపు భూసేకరణ పై రైతులు చేపట్టే దీక్షలకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలియజేశారు. పోరాడుతున్న రైతాంగానికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, శుక్ల బోయిన రాంబాబు, రైతులు బలుసు నాగేశ్వరరావు, మంగపతి దేవి పేట సర్పంచ్ అబ్బు సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ అప్పారావు, ఆత్మూరి శ్రీనివాస్, గన్నమని రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు శుభవార్త

### 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

హైదరాబాద్, నేటి శుభోదయ ::: రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

#### సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

#### సమస్యలు

ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా



మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గ నుండటంతోపాటు, డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

## ప్రేమ సమైక్యతకు ప్రతీక హోళీ పండుగ సంబరాలు

### ఎబిసి లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగ సెంటర్ అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ సీతారాం.

రాజేంద్రనగర్,మార్చి 4(నేటి శుభోదయ):ఎబిసి లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగ సెంటర్ అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ సీతారాం. కులమత వర్గ బేధాలు లేకుండా అందరూ ఒకరినొకరు రంగులు పూసుకుంటూ ఆనందంతో గడిపే హోలీ పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమని ఏబిసిలాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ గౌరవాధ్యక్షులు ప్రముఖ డాక్టర్ బి సీతారాం అన్నారు. నేడు స్థానిక



లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిహెచ్ఎంసి పార్క్ అత్తాపూర్ లో ఏబిసి లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో హోలీ



వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన ఎబిసీ లాఫింగ్ క్లబ్,అత్తాపూర్ యోగ సెంటర్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బి సీతారాం మాట్లాడుతూ..హోలీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని అన్నారు.హోలీ వేడుకల్లో అతిథిగాహాజరైన తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు రచయిత కాలమిస్ట్ నేదునూరి కనకయ్య మాట్లాడుతూ..పాత గొడవలు మర్చిపోయి స్నేహితులు బంధువులతో కలిసి మెలిసి ఉండడానికి పండుగ ఒక మంచి అవకాశం అని హోలీ కేవలం రంగులు చల్లుకోవడమే కాక ప్రేమ సంతోషం ఐక్యతకు ప్రతీక హోలీ అంటే కేవలం రంగుల హంగామా కాదు మనసులోని మౌనాలను కరిగించే ఒక స్నేహ స్పర్శ కొత్త ఆశలకు చిరునవ్వు పంచే హోలీ ప్రశాంతత మమత మానవీయత వికాసానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు.ఎసిబి లాఫింగ్ క్లబ్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ బి భానుమతి మాట్లాడుతూ..హోలీ పండుగ విజయానికి చిహ్నం అని ప్రహ్లాదునీ భక్తి హోళికా దహనం ధర్మం నిలిచిన విజయ కిరణం హోలీ అని అభివర్ణించారు. హోలీ పండుగ మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తుందని రంగులతో ఆడుకోవడం వల్ల శరీరంలో హ్యాపీ హార్మోన్స్ విడుదలై ఒత్తిడి తగ్గి మానసిక స్థితి మెరుగుపడు తుందని డాక్టర్ భానుమతి అన్నారు.హోలీ వేడుకల్లో ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగ సెంటర్ సభ్యులు రామ్మోహన్ బుచ్చయ్య గోపాల్ రెడ్డి మురళీధర్ రావు నరసింహ ఎస్ ఎస్ ఎన్ మూర్తి ఉమామహేశ్వరరావు పంచాక్షర రావుమహిళా సభ్యులు పావని అనురాధ పి సుజాత కె సుజాత సుజాత నేదునూరి సరిత కుమారి విజయశ్రీ ప్రసన్న శమంతకమణి రేఖ ప్రేమలత విజయ డాక్టర్ భానుమతి తదితరులు హోలీ రంగులు చల్లుకొని హోలీ వేడుకల ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.నేదునూరి కనకయ్య అత్తాపూర్ యోగ సెంటర్ సలహాదారులు లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిహెచ్ఎంసి పార్క్ అత్తాపూర్లో ఏబీసీ లాఫింగ్ క్లబ్ అత్తాపూర్ యోగ సెంటర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న క్లబ్ అత్తాపూర్ యోగా సెంటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు?



హైదరాబాద్, నేటి శుభోదయ ::: మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోనున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగిపోతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆయన ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోనున్నారని, అనంతరం కేంద్రానికి అప్పగించనున్నారని సమాచారం. కరీంనగర్ జిల్లా సారంగపూర్‌కు చెందిన గణపతి దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అడవి పార్టీలన్నీ ఏకమై మావోయిస్టు పార్టీగా ఏర్పడినప్పుడు ఆయన తొలి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కొంతకాలంగా ఆయన నేపాల్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఎన్ఆర్ లక్ష్మణ్ రావు నేతృత్వంలో హోలీ వేడుకలు



హైదరాబాద్, మార్చి 04: బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ రంగులు చల్లు కుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక వివిధ వయసుల పౌరులలో కమ్యూనిటీ బంధం మరియు సాంస్కృతిక ఐక్యతను నొక్కి చెప్పింది. కిషన్ గంజ్ నాలా ప్రాంతం లో స్థానిక నివాసితులతో కలసి ఆయన హోలీ జరుపుకున్నారు. సమాజ సంబంధాలను బలోపేతం చేయడం మరియు అట్టడుగు స్థాయిలో పండుగ స్ఫూర్తిని పంచుకోవడంపై దృష్టి ఆయన దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు తన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సామరస్యం, సామూహిక వేడుక యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు.



## నందిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష కిట్‌ల పంపిణీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ నందిపేట్ మార్చ్ 04 నేటి శుభోదయ : నందిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 59 మంది విద్యార్థులకు బుధవారం పూర్వ విద్యార్థులైన 1989--90 బ్యాచ్ ఆధ్వర్యంలో పరీక్ష కిట్‌లు పంపిణీ చేశారు.సుమారు రూ.10,000 విలువైన ఈ కిట్‌లలో ఎగ్జామ్ ప్యాడ్,పెన్నులు తదితర అవసరమైన సామగ్రి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,గ్రామ సర్పంచ్ సిలిండర్ లింగం,అనురాధ, వాణి,హన్మండ్లు,సాయిరామ్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ ట్రైనర్ లంక దాస్ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక మోటివేషన్ సందేశాలు అందించారు.



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

### అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి
### 6న జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు.అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు.ఆయా



శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు.గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత,ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్,ప్రజారోగ్యం,రోడ్డు భద్రతా చర్యలు,వివిధ వర్గాల వారి సంక్షేమం,కల్తీ కల్లు,మత్తు పదార్థాల నిరోధానికి చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలు,రైతు సంక్షేమం.. వ్యవసాయం,విద్య,యువత.. క్రీడలు,మహిళల అభ్యున్నతి,పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా జిల్లాలో అన్ని ఆసుపత్రులు పి.హెచ్.సీ సెంటర్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని,మాతా శిశు మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా జనరల్ ఆసుపత్రి పనితీరులో స్పష్టమైన మార్పు రావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు ప్రజా ఆరోగ్యానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కల్తీ ఆహార పదార్థాలు నిరోధానికి ఫుడ్ సేఫ్టీ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.14 - 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలికలకు హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక అందేలా చూడాలన్నారు. సోలార్ విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.కాగా,మార్చి 6న జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై సన్నాహక సమావేశం ఉంటుందని,అన్ని శాఖల అధికారులు సమగ్ర వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్,డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్య ఘటనపై కలెక్టర్ సీరియస్

### ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహా నలుగురిపై సస్పెన్షన్ వేటు
### మోడల్ స్కూల్ ను సందర్శించిన కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ : ఇందల్వాయి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో రామ్ చరణ్ (15) అనే తొమ్మిదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణించారు.ఈ ఘటనపై ప్రాథమిక విచారణ జరిపించారు.ప్రాంతీయ సమన్వయకర్త గంగారాం నాయక్ నేతృత్వంలో ఇతర జిల్లాల నుండి వచ్చిన ఏకలవ్య మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ స్వామి,డాక్టర్ సైదా జైనబ్,ఫణి కుమార్,డాక్టర్ జ్యోతి ప్రాథమికంగా విచారణ జరిపి నివేదిక సమర్పించారు.వీరి నివేదిక ఆధారంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ ను,హౌజ్ మాస్టర్ కుల్దీప్ యాదవ్ ను,హాస్టల్ వార్డెన్ విశ్వంబర్,మెస్ ఇంచార్జి ఆకాష్ యాదవ్ లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా,కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు.అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులతో భేటీ అయి రామ్ చరణ్ ఆత్మహత్య సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.రామ్ చరణ్ బలవన్మరణానికి పాల్పడడం ఎంతో బాధ కలిగించిందని కలెక్టర్ ఆవేదన వెలిబుచ్చారు.జీవితంలో అనేక సమస్యలు వస్తుంటాయని,వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు.ఆత్మహత్య ఆలోచనలు దరి చేరకుండా,ఏకాగ్రతతో చదువుపై దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు.క్రమశిక్షణతో ముందుకెళ్తే మంచి భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు.తప్పుడు నిర్ణయాలతో నిండు జీవితాన్ని బలవంతంగా అంతం చేసుకోవద్దని,తల్లిదండ్రులకు కడుపు కోత మిగల్చవద్దని అన్నారు.కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ గంగారాం నాయక్ తదితరులు ఉన్నారు.




## శ్రీ త్యాగరాయ గాన సభలో ప్రియా ప్రియతమా రాగాల పాటల పోటీలకు బహుమతులు ప్రధానం

### జర్నలిస్ట్ అసోసియేషన్ చైర్మన్ బండారు వెంకటరమణ.

చిక్కడపల్లి,04)నేటి శుభోదయ): పాత పాటలతో కళాకారులు ఇచ్చిన దానికి సందర్శకులు మంత్ర ముగ్ధులై కిలకించడం జరిగిందని జర్నలిస్ట్ అసోసియేషన్ చైర్మన్ బండారు వెంకటరమణ తెలిపారు.మంగళవారం శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ మెయిన్ హాల్లో జరిగిన దానికి శ్రీ జై కృష్ణ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహించారు.అందులో ప్రియా ప్రియతమా రాగాలు సినీ నేర్పద్య పాటల పోటీలు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయి.ఆపాత మధురాల దగ్గర నుంచి నేటి పాటలు వరకు గాయని గాయకులు ఎంతో మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. పాటల పోటీలకు పలువురు దానకోవిదులు రూపకర్త శ్రీ జై కృష్ణ మ్యూజిక్ అకాడమీ చైర్మన్ ఎం కృష్ణ మోహన్, సాయి,మణి,ప్రసాద్,శిరోమణి హాజరయ్యారు.అనంతరం ఉత్తమ గేయాలు ఆలపించిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం జర్నలిస్ట్ అసోసియేషన్ చైర్మన్ బండారు వెంకటరమణ మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాల్లో పాటలు పాడి అలరించిన గాయని గాయకుల సమాజానికి వారు సేవలు ఎంత అవసరమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి సమాజానికి ఎంతగానో ఉపయోగపడతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న గాయని గాయకుల వివరాలు సాయిమణిప్రసాద్, ఎంకృష్ణ మోహన్, బివిశిరోమణి,కే అమూల్య,నిర్మలకామేష్,వాణిపూర్ణిమ,కుసుమాంజలి,శైలజ,బై సింగ్, శ్రీరామకృష్ణ, యాంకర్ డాక్టర్ సురభి లక్ష్మి,శారద,చివరగా బీవీ శిరోమణి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 21వ తేదీ మధ్యాహ్నం12 గంటల నుండి ఉమ్మడి తెలంగాన,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డిసిసి అధ్యక్షులకు వికారాబాద్ జిల్లాలో శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని అందులో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎఐసిసి ఇంచార్జ్ సచిన్ రావు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల పాల్గొని డిసిసి అధ్యక్షులకు సూచనలు చేయడం జరిగిందని,అందులో భాగంగా 10 రోజులపాటు ఉదయం యోగ చేయించడంతో పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని,దేశం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్రను వివరించడం జరిగిందని నగేష్ రెడ్డి తెలిపారు.దేశానికి స్వాతంత్రం తీసుకు రావాలనే ఆలోచనతో 1920లో మహాత్మా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించడం జరిగిందని,శాంతియుతంగా బ్రిటిష్ వారిపై పోరాడుతూ 1947లో స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని,స్వతంత్రం వచ్చిన అనంతరం నెహ్రు ప్రధానిగా మూడు సంవత్సరాలు కృషిచేసి డాక్టర్ అంబేద్కర్ నాయకత్వంలో 1950లో రాజ్యాంగాన్ని తీసుకురావడం జరిగిందని,ప్రపంచంలోని వివిధ దేశాలలో ముస్లింలు క్రైస్తవులు ఎక్కువ ఉన్నారని భారతదేశం అన్ని దేశాలతో సానుకూలంగా ఉంటూ అభివృద్ధి చెందాలని ఆలోచనతో మహాత్మా గాంధీ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండే విధంగా భారత దేశంలో హక్కులు కల్పించడం జరిగిందని నగేష్ రెడ్డి తెలిపారు.1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు దేశంలో వ్యవసాయదారులకు,ప్రజలకు,కార్మికులకు సరైన సౌకర్యాలు లేవు అని కేవలం 20 గ్రామాలకు మాత్రమే విద్యుత్ సరఫరా ఉండేదని నెహ్రూ దీర్ఘ దృష్టితో దేశాన్ని అభివృద్ధి వైపు నడిచే విధంగా చేయడం జరిగిందని,నెహ్రూ అనంతరం ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో ప్రజా ప్రతినిధుల పైన తిరుగుబాటు తీవ్రస్థాయిలో ఉంటూ ఎమ్మెల్యేలు,ఎంపీలను రోడ్లపై తిరగనివ్వలేని పరిస్థితుల్లో అత్యవసర సంఘటన ఎదురైన సందర్భంలో రాజ్యాంగం ప్రకారం ఎమర్జెన్సీని రెండు సంవత్సరాలు పెట్టాల్సి ఉన్న ఒక సంవత్సరం పెట్టి దేశాన్ని సానుకూల పరిస్థితుల్లోకి తీసుకురావడం జరిగిందని,ఇందిరా గాంధీ అంచలంచలుగా భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లడం జరిగిందని ఆయన అన్నారు.గరీబీ హటావో నినాదంతో ఇందిరాగాంధీ పేదవారికి కుడు గుడ్డ ఇల్లు అందించడం జరిగిందని అన్నారు.దేశంలో కుల విపక్ష తీవ్రంగా ఉన్న రోజుల్లో ఇందిరా గాంధీ దేశాన్ని కులాలకు మతాలకు అతీతంగా అభివృద్ధి వైపు తీసుకువెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.శిక్షణ శిబిరంలో ఉన్న ఇన్చార్జిలతో నగేష్ రెడ్డి తన అనుభవాన్ని తెలియజేస్తూ 1988లో నేను సర్పంచ్ గా గెలిచిన సమయంలో మా గ్రామంలో కుల వివక్ష తీవ్రంగా ఉండేదని,టీ హోటల్లో దళితులకు వేరే కులస్తులకు వేరుగా గ్లాసులు ఉంచేవారని దానిని నిర్మూలించడానికి అన్ని వర్గాలకు సమాన న్యాయం అందించాలని ఆలోచనతో మొదటి తీర్మానం మా గ్రామంలో కుల వివక్షకు వ్యతిరేకంగా చేయడం జరిగిందని శిక్షణ శిబిరంలో ఉన్న అందరితో తన వణుభవాన్ని పంచుకోవడం జరిగింది.గతంలో ఎన్నడు లేని విధంగా మొదటిసారి కిందిస్థాయి నుండి వచ్చిన కార్యకర్తలకు సర్వేలు చేసి కాంగ్రెస్ పార్టీలో ఎక్కువగా పని చేసిన వారికి డిసీసీలుగా నియమించడం జరిగిందని శిక్షణ శిబిరంలో తెలపడం జరిగిందని డిసీసీలుగా నియమించిన అధ్యక్షులు ఎవరికి కూడా పెద్ద నాయకులకు గులంగిరి చేసే అవసరం లేదు అని కేవలం కింది స్థాయి కార్యకర్తలకు ఓటర్లకు మాత్రమే గులం గిరి చేయాలని శిక్షణ శిబిరంలో మాకు తెలియజేయడం జరిగిందని నగేష్ రెడ్డి అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళ్లాలని మాకు సూచనలు ఇవ్వడం జరిగిందని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యోగులు విద్యార్థులు ఉద్యమకారులు కార్మికులు రైతులు మేధావులు తెలంగాణ ప్రాంత వాసులకు అన్యాయం జరుగుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంత నాయకులే ముఖ్యమంత్రిగా మంత్రులుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆలోచనతో రాష్ట్ర ప్రజల ఇష్టం మేరకు సోనియాగాంధీ 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీర్మానం చేయడం జరిగిందని,అప్పట్లో ఉన్న ఆంధ్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రత్యేక తెలంగాణ బిల్లును ఆమోదించేలా చేయమని చెప్పిన ఒక్క మాట వల్ల కాంగ్రెస్ పార్టీ ఎంత చేసిన పార్టీ యొక్క ఉనికి కోల్పోయే విధంగా అయ్యిందని ఆయిన కూడా సోనియా గాంధీ ఎంతోమంది ఉద్యోగులు విద్యార్థులు ఉద్యమకారులు తమ ప్రాణాలను త్యాగం చేస్తున్నారని ఆలోచనతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని నగేష్ రెడ్డి అన్నారు.కేసీఆర్ దొంగ దీక్షలతో తెచ్చిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాదు అని సోనియా గాంధీ ఇచ్చిందే తెలంగాణ రాష్ట్రమని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సమయంలో మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని 13 లక్షల కోట్ల అప్పులోకి లాగిన ఘనత కేసిఆర్ ది అని దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ గద్దెనెక్కి కూర్చున్నాడని,బిఆర్ఎస్ రాష్ట్రం తెలంగాణలో మొత్తం అవినీతి చేస్తూ ప్రజలదనాన్ని దోచుకున్నారని,రాష్ట్రంలో అభివృద్ధి మాత్రం శూన్యం చేయడం జరిగిందని నగేష్ రెడ్డి దుయ్యబట్టారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామ గ్రామానికి రోడ్లు వేయడం,కరెంటు సరఫరా అందించడం,మంచినీటి కలెక్షన్లు ఇవ్వడం,ప్రాజెక్టులు కట్టడం,ఎయిర్పోర్టులు తీసుకురావడం వంటి ఎన్నో పనులు చేయడం జరిగిందని,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 80 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఒక కోటి నాలుగు లక్షల రేషన్ కార్డుల వరకు ఇవ్వడం జరిగిందని 24 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని దీని ద్వారా రాష్ట్రంలో సుమారు 88% రైతులకు సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.శిక్షణ శిబిరంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేవలం భారతదేశం లోనే కుల వివక్షత అధికంగా ఉంది అని కేవలం మనిషి చేస్తున్న పనిని బట్టి కులం కేటాయించడం జరిగిందని కానీ అందరూ మనుషులు ఒకటే అని ఆయన మాకు తెలియజేయడం జరిగిందని నగేష్ రెడ్డి అన్నారు.చివరి రోజు రాహుల్ గాంధీ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని సుమారు నాలుగు గంటలు మాతో సమయం కేటాయించి ప్రజల సర్వే ప్రకారమే మీకు జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని,గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న వారికి న్యాయం చేయాలని మీకు అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారన్నారు.బిజెపి కేవలం మతతత్వంతో నడిచే పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను సమానంగా చూసే పార్టీ అని కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తులోని 5 వేళ్ళు అందరూ సమానం అనే విధంగా సూచిస్తున్నాయని రాహుల్ గాంధీ తెలియజేయడం జరిగిందని,అన్ని మతాలకు చెందిన ప్రజలను సమానంగా చూసుకుంటూ కుల వివక్షతను నిర్మూలించుకుంటూ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని రాహుల్ గాంధీ తెలియజేయడం జరిగిందని నగేష్ రెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అందరు నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతుందని,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చొరవతో భీమ్గల్ మున్సిపాలిటీలో 12 స్థానాలకు ఎనిమిది స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని,జిల్లా మొత్తంలో మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని ఇదేవిధంగా రాబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.పార్టీకి సేవకుడిగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక సంఖ్యలో విజయం సాధించడానికి నా వంతు ప్రయత్నం నేను చేస్తానని నగేష్ రెడ్డి అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక ఎంపీ స్థానాలను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి తీరుతామని రేవంత్ రెడ్డి ఆశయం రాహుల్ గాంధీని ప్రధాని చేయడం మాత్రమే అని దానికి అనుగుణంగా కాంగ్రెస్ నాయకులు అందరం కలిసి పని చేస్తామని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరిగిందని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగిందని,10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ సమయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని,రైతులకు సన్నవడ్లకు బోనసిస్తూనే రైతు రుణమాఫీ చేయడం జరిగిందని,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుంది అని,ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని,45 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిర మైండ్లు మంజూరు చేయడం జరిగిందని నగేష్ రెడ్డి తెలియజేశారు. కార్పొరేషన్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ......21/2/2026 రోజున పారంభమైన శిక్షణా శిభిరంలో ఏఐసీసీ నాయకులు,రాష్ట్ర మంత్రివర్యులు మాజీ ఐఏఎస్ ఆఫీసర్లు ప్రొఫెషర్ల నుండి రోజుకొకరి చొప్పున వచ్చి శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలిపారు.మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,భట్టివిక్రమార్క,ఉత్తమ్ కుమార్ రెడ్డి,వేం నరేందర్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు,కొప్పుల రాజు,దామోదర రాజనరసింహ,సీతక్క,ప్రొఫసర్ కోదండరాం,ప్రవీణ్ చౌదరి,ఇమ్రాన్ ప్రతాప్ గరి,కంచె ఐలయ్య,భూక్యా,మీరా,నిర్మల,సెంథిల్,సిస్టర్ లిజి,సలావుద్దీన్,శాంతా కుమారి ఇంకా ఇతర ప్రముఖులు వారి రంగాలకు సంబందించిన వాటిని శిక్షణ ఇవ్వడం జరిగింది.అలాగే చరక ద్వారా దూది నుండి దారం తీయడం కూడా శిక్షణలో భాగంగా నేర్పించడం జరిగిందని తెలిపారు.ఆర్గనైజషన్ విషయంపై చర్చిస్తున్న సమయంలో జిల్లా అధ్యక్షులను,కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులను నియమించడం జరిగిందని,రెండూ కూడా సమాన హోదా కలిగినవిగా పరిగణించాలని,ఎవరి పరిధిలో వాళ్ళు పనిచేసుకోవాలని అధిష్టానం సూచించడం జరిగిందని తెలిపారు.9వరోజు డిసిసి అధ్యక్షులందరు డయాస్ ద్వారా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది.సర్టిఫికెట్ తో పాటు చరకను టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ప్రధానం చేయడం జరిగిందని,చివరిరోజు రాహుల్ గాంధీ డిసిసి అధ్యక్షుల కుటుంబాలతో ఫోటో సెషన్ తో పాటు 4 గంటల శిక్షణా శిబిరంలో ఆత్మీయంగా పాల్గొనడం మరుపురాని సంఘటన అని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు జావీద్ అక్రమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,ఎఐసిసి పరిశీలకులు గన్ రాజ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్,జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు యాదగిరి,నగర ఎస్టి సెల్ అధ్యక్షుడు సుభాష్ జాదవ్,నితిన్,మాజీ సర్పంచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# హోలీ సంబరాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: ఇందూరు నగరంలో హోలీ పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ సంబరాల్లో అర్బన్ ఎమ్మెల్యే పాల్గొని ప్రజలతో కలిసి ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.మొదటగా భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. “హోలీ పండుగ మన భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక.ఈ పండుగ ద్వేషాలను దూరం చేసి ప్రేమ,సఖ్యత,సౌభ్రాతృత్వాన్నిపెంపొందిస్తుంది.రంగుల్లా మన జీవితాలు కూడా ఆనందంతో, ఐక్యతతో నిండిపోవాలి” అని అన్నారు.అనంతరం 34వ డివిజన్‌లోని కుమార్ గల్లీలో మున్సిపల్ కార్మికులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. “నగర పరిశుభ్రత కోసం కష్టపడుతున్న మున్సిపల్ కార్మికులు నిజమైన సేవాధారులు.వారి కృషి వల్లనే నగరం పరిశుభ్రంగా ఉంటుంది.వారి సంక్షేమం కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను” అని తెలిపారు.తదుపరి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ..“పండుగలు సమాజంలోని అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర బంధాలను బలపరుస్తాయి.సమాజ అభివృద్ధికి ప్రతి వర్గం సహకారం అవసరం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్పొరేటర్లు,కార్యకర్తలు,సంఘ సభ్యులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ప్రెస్ క్లబ్ లో హోలీ సెలబ్రేషన్స్

## ఉత్సాహంగా పాల్గొన్న జర్నలిస్టులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో హోలీ పండుగ బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ హోలీ సెలబ్రేషన్ లో జర్నలిస్టులు,డెస్క్ జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టులు,అర్బన్ జర్నలిస్టులు,ఎడిటర్ అసోసియేషన్ జర్నలిస్టులు,అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు సభ్యులు పాల్గొని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీని ఉత్సాహంగా జరుపుకున్నారు.సినిమా పాటలకు డ్యాన్స్ చేస్తూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రతి సంవత్సరం కులమతాలకతీతంగా అన్ని పండగలను ఘనంగా నిర్వహిస్తామని అందులో భాగంగానే ఈ సంవత్సరం హోలీ పండుగను ప్రెస్ క్లబ్ లో అందరం కలిసి ఘనంగా నిర్వహించామన్నారు.నిజామాబాద్ జర్నలిస్టులందరికీ పేరుపేరునా హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ బొబ్బిలి నరసయ్య మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులందరము ఐక్యంగా ఉంటూ అన్ని పండగలను ఐక్యమత్యంతో జరుపుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రాజు,ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,సీనియర్ జర్నలిస్టులు,ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బంజారాహిల్స్‌లో కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై

# హైదరాబాద్ పోలీసుల దాడి





హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ టాస్క్ ఫోర్స్, మాసబ్ ట్యాంక్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో బంజారాహిల్స్‌లో “ప్రైడ్ డెయిరీ” పేరుతో నడుస్తున్న కల్తీ నెయ్యి తయారీ కేంద్రాన్ని బట్టబయలు చేశారు. యజమాని మొహమ్మద్ జునైద్ హుస్సేన్‌ను అరెస్ట్ చేసి, సుమారు రూ 18.26 లక్షల విలువైన కల్తీ నెయ్యి, తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం తక్కువ నాణ్యత గల పామ్ ఆయిల్, వనస్పతి, ఇతర పదార్థాలను ఆవు, గేదె మీగడలో కలిపి నకిలీ నెయ్యి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నెయ్యిని అసలైనదిగా చెప్పి ప్రజలకు, హోటళ్లకు, శుభకార్యాల నిర్వాహకులకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318(4), 274, 275 కింద కేసు నమోదు చేశారు. ఈ దాడి అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగింది.





# విద్యార్థి కన్నీటి విలువ తెలిసే వరకు మా పోరాటం ఆగదు

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 04 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ఉరి వేసుకుని మృతి చెందడంపై బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థి ఉరివేసుకొని మృతి చెందడం అత్యంత విషాదకరం.ఈ ఘటన జిల్లా ప్రజలను తీవ్రంగా కలచివేసింది అని అన్నారు.ఈ దుర్ఘటనకు పాఠశాల ప్రిన్సిపాల్, కొంతమంది ఉపాధ్యాయుల మానసిక ఒత్తిడి కారణమని తోటి విద్యార్థులు వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే అంశం.విద్యార్థులకు మార్గ దర్శకులుగా ఉండాల్సిన వారు ఒత్తిడి తీసుకురావడం వల్ల ఒకరి ప్రాణాలు కోల్పోవడం విద్యా వ్యవస్థపై పెద్ద ప్రశ్నార్థక చిహ్నం వేస్తోంది.ఇప్పటి వరకు సంబంధిత అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే నిష్పక్షపాత విచారణ జరిపి,తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి,కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని సతీష్ రెడ్డి హెచ్చరించారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు అతని మృతికి కారణమైన ఉపాధ్యాయలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు.ఒకవేళ చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలు,నిరసనలు చేపడతామని హెచ్చరించారు.బాధిత కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడతామని స్పష్టం చేశారు.

# మన దగ్గర ఇలా సిగ్గు పడే వాళ్ళు వున్నారా ?

ఆ కలెక్టరమ్మ ఎందుకు సిగ్గుపడింది..? ఏమిటీ ఆ వింత కథ..?

హైదరాబాద్, నేటి శుభోదయ :::ఆమె డాక్టర్ బృంద ఐఏఎస్, కాంధమాల్ అనే జిల్లాకు కలెక్టర్ ఆమె. కాస్తోకూస్తో జనం కోణంలో, ఏదైనా మంచి చేయాలనుకునే కలెక్టర్. అదసలే ఒడిశా. బీహార్ రాష్ట్రాల్లో ఒకటి. అంతులేని పేదరికం, జాడతెలియని అభివృద్ధి, అనేకానేక గ్రామాలకు రోడ్లుండవు, చదువు అసలే ఉండదు, వైద్యం అందదు. ఆమె ఓరోజు పత్రికలు చదువుతుంటే ఆమెను ఓ వార్త ఆకర్షించింది. అది సంపూర్ణంగా చదివింది, వివరాలు తెప్పించుకున్నది. ఓ కలెక్టర్‌గా సిగ్గుపడింది. ఈ వ్యవస్థకు ఏమీ చేయలేకపోతున్నాను సుమా అని తలవంచుకున్నది. డ్రైవర్‌ను పిలిచింది, గుమ్సాహి అనే ఊరి దగ్గరకు తీసుకువెళ్లాలని చెప్పింది. డ్రైవర్ పరేషాన్, ఆమె బయల్దేరింది. ఆ ఊరు చేరుకున్నది. ఇక్కడ జలంధర్ నాయక్ అంటే ఎవరు అని అడిగింది. ఏమిటీ కథ నేపథ్యం..?ఆయన ఓ మట్టిమనిషి, వయసు 45, పుల్బనీ తాలూకాలోని గుమ్సాహి తన సొంతూరు. ఒంటిచేత్తో కొండను తొలిచి తమ ఊరికి రోడ్డు వేసిన బీహారీ దశరథ్ మాంఝీ కథ తెలుసు కదా. సేమ్, ఆయన ఒడిశా మాంఝీ. ఎందుకో తెలుసా..? తనూ అంతే. ఆ ఊరికి రోడ్డు లేదు, నిజం చెప్పాలా..? కరెంటు కూడా లేదు, మంచినీటి సరఫరా ఆశించేదే లేదు. ఒక్కొక్కరే ఊరు విడిచి వెళ్లిపోయారు. ఆ స్థితిలో ఆ ఊరికి రోడ్డు తనే సొంతంగా వేయాలని నిర్ణయం తీసుకున్నాడు ఈ జలంధర్. ఎందుకు..? తన ఊరి నుంచి పుల్బనీలోని పాఠశాలకు పిల్లలు వెళ్లాలన్నా అవస్థలే, ఎవరిని ఎన్నేళ్లు వేడుకున్నా ఫలితం లేదాయె, లంచాలు తప్ప ఇంకేమీ తెలియని అధికారులకు అస్సలు పట్టదాయె. అసలు ఈ దేశానికి పట్టిన దరిద్రమే ఈ నాయకులు, ఈ అధికారులు అని అర్థమైంది. దాంతో ఓ ఆలోచనకు వచ్చాడు, కనీసం తన ఊరికి రోడ్డు వేసుకోలేనా...?భార్య సద్దిమూట కట్టి ఇచ్చింది. ఓ పలుగూ, ఓ పార పట్టుకుని బయల్దేరాడు. రోజూ పొద్దున మొదలు పెట్టి సాయంత్రం దాకా తనే రోడ్డు వేయడం మొదలు పెట్టాడు.





రాళ్లూరప్పల్ని తొలగిస్తూ, రోడ్డు వేసుకుంటే పోతున్నాడు. మొత్తం 15 కిలోమీటర్ల రోడ్డు తన టార్గెట్. ఒక్కడూ సహకరించినవాడు లేదు. అయితేనేం..? ఆ గడ్డపార ఆగలేదు, ఆ పార అలిసిపోలేదు.రెండేళ్లు, నమ్మండి. రెండేళ్లపాటు కష్టపడ్డాడు. నా జీవిత లక్ష్యం అదే అని తీర్మానించుకుని అదే పనిలో మునిగిపోయాడు. 8 కిలోమీటర్ల రోడ్డు తనొక్కడే నిర్మించాడు. ఓరోజు ‘గుండెలో తడి’ ఇంకా మిగిలిన ఓ స్థానిక పత్రిక జర్నలిస్టు ఆ కథను రాశాడు. అదీ ఆ కలెక్టర్ దగ్గరకు చేరింది. ఆమె చదివింది. ఆమె కళ్లు చెమర్చాయి. ఈ వ్యవస్థలో భాగమైన తను కూడా సిగ్గుపడాలి కదానే భావన ఆమెను తలవంచుకునేలా చేసింది. అందుకే ఆ ఊరికి బయల్దేరింది, అతన్ని కలిసింది. మాట్లాడింది. ‘ఏం లేదు మేడమ్ మూడేళ్లు ఆగండి, నేనా రోడ్డును పూర్తి చేస్తాను’ అన్నాడు జలంధర్. ఆమె మరింత సిగ్గుపడింది, ఓసారి రోడ్డు చూద్దామంటూ వెళ్లింది. ఒక మనిషి శ్రమను, లక్ష్యాన్ని, నిబద్ధతను, కష్టాన్ని, సంకల్పాన్ని చూసింది. ఆమెలో కలెక్టర్ అనే పాత్ర నిద్రలేచింది. అయ్యా, మీ త్యాగం నిరుపమానం అని ఆయన చేతులు పట్టుకున్నది. మిగతా ఆ ఏడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం ఇక నాకు వదిలెయ్ అని చెప్పింది. తనకు అందుబాటులో ఉన్న ఏవో నిధులను అడ్జస్ట్ చేసింది. ఆ రోడ్డు పూర్తయ్యేదాకా దాని నిర్మాణ పర్యవేక్షణకూ తననే నియమించింది. అంతేకాదు, ఇప్పుడా ఊరికి కరెంటు పోల్స్, లైన్స్ పడుతున్నాయి. మంచినీటి సరఫరా ప్రణాళికా రూపుదిద్దుకున్నది. మరో విషయం, ఈ రెండేళ్లపాటు తను చేసిన పనికి ఉపాధిహామీ కింద డబ్బులు ఇవ్వటానికి కూడా ఆమె అంగీకరించింది. వావ్, ఇవీ కదా సక్సెస్ స్టోరీలు. ఇవీ కదా పది మందికీ స్ఫూర్తినిచ్చే అసలు విజయగాథలు.

# ఏకలవ్య విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

## – పి డి ఎస్ యు డిమాండ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి మృతిపై వివరాలు సేకరించడానికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు)నాయకులు ఏకలవ్య పాఠశాలకు వెళ్లడం జరిగింది.విద్యార్థులతో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పాఠశాల అధికారులు అడ్డుకున్నారు.విద్యార్థి మృతిపై ఆందోళన వ్యక్తం చేస్తూ అక్కడి విద్యార్థులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ మాట్లాడుతూ..ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ లో 9వ తరగతి విద్యార్థి నిన్న ఉరి వేసుకుని మృతి చెందడం జరిగిందన్నారు.విద్యార్థి మృతిపై విద్యార్థి తల్లిదండ్రులు అక్కడి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ చేపట్టి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ హాస్టల్లల్లో విద్యార్థులు ఆత్మహత్యతోనో,అనుమానస్పదంగానో చనిపోతున్నారన్నారు.కానీ ప్రభుత్వం నుండి నివారణ చర్యలు సమగ్రంగా లేవన్నారు.ఇప్పటికైనా అన్ని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో కౌన్సిలర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల ఆత్మహత్యల ఘటనలు ప్రభుత్వ స్కూల్లల్లోనూ జరగడం బాధాకరమన్నారు.ఈ ఘటనలకు శాస్త్రీయ పద్ధతుల్లో నివారణ చర్యలు ఆలోచించాలన్నారు.మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనీ,సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్నా,నవీన్,జీవన్ లు పాల్గొన్నారు.

# కందకుర్తి గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన

## – పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందకుర్తి పుష్కర ఘాట్లను పర్యవేక్షించడం జరిగింది.ఇందులో భాగంగా 2027 సంవత్సర కాలంలో రాబోయే గోదారి పుష్కరాలతో ఉద్దేశించి పుష్కర ఘాట్ల ఏర్పాట్లు,మహిళలు దుస్తులు మార్చుకునే గదులు,పుష్కర ఘాటుకు వచ్చే రోడ్,వెళ్లే దారులను,పార్కింగ్ ప్రదేశాశీ,నీళ్లలో ఎవరు కూడా మునిగి ప్రాణా నష్టం జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటులను చేయాలని అధికారులకు సూచించారు.గ్రామస్తులతో మాట్లాడి గత పుష్కరాల్లో ఏమేం లోటుపాట్లు ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు, ఇతర అవరోధాలు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పినారు.ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్,బోధన్ రూరల్ సర్కిల్ సిఐ విజయ్ బాబు,రెంజల్ ఎస్.ఐ కే.చంద్రమోహన్,కందకుర్తి సర్పంచ్,ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా వ్యాపార సాముదాయాల

# ఏర్పాటు కోసం పర్యవేక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: రాబోయే రంజాన్ పండుగను పురస్కరించుకొని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నెహ్రూ పార్క్,శంభుని గుడి,హైమది బజార్,ఖిల్లా రోడ్డు,బోధన్ బస్టాండ్ పరిసర ప్రాంతాలను కాలినడకన కలియ తిరిగి రాబోయే రోజులలో వివిధ వ్యాపారస్తులు నెలకొల్పే షాపులు గురించి వివరాలు సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకున్నారు.వ్యాపారస్తులకు వ్యాపార సమదాయులు నెలకొల్పడానికి స్థలాన్ని ఏ విధంగా కేటాయించాలి,ఏ ప్రదేశంలో కేటాయించాలి,ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,వ్యాపారస్తుల యొక్క వివరాలు సేకరించాలని,ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సీ.సీ కెమెరాలు ఉండేవిధంగా,ప్రజలకు తగు సూచనలు ఇచ్చే విధంగా పోలీస్ శాఖ తరపున సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయాలని,పార్కింగ్ యొక్క వివరాలు సంబంధిత ట్రాఫిక్ అధికారాలకు,లా అండ్ ఆర్డర్ అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి,నిజామాబాదు డివిజన్ ఇన్చార్జి మస్తాన్ అలీ,ట్రాఫిక్ సిఐ ప్రసాద్,వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి,టౌన్ సర్కిల్ సి.ఐ శ్రీనివాసరాజ్,రెండవ టౌన్ ఎస్.హెచ్.ఓ ముజాహిద్ తదితరులు ఉన్నారు.



# బోధన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 04 నేటి శుభోదయ: బుధవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ జామ మసీద్‌లో మజీద్ కమిటీ అధ్యక్షుడు గుల్షని ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ముక్తి జావేద్ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని,అనంతరం ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు.రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా,మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం,సహనం,క్రమశిక్షణ పెంపొందుతాయని,పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు.అల్లా కృపతో సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం,సుఖ సంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి బోధన్‌కు జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్,సీఐలు వెంకటనారాయణ,విజయబాబు,కృష్ణ,ఎస్సై హబీబ్,మజీద్ కమిటీ సభ్యులు మహబూబ్ గుల్ షాని,సయ్యద్ జాకీర్,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# తాళం వేసిన ఇల్లే దొంగలకు బంగారు బాట



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 04 ధర్పల్లి నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఒక ఇంట్లో దొంగలు పడి తులం బంగారం సుమారు 15 వేల నగదు బట్టలు దోచుకు వెళ్లారు.ధర్పల్లి మండల కేంద్రంలో సబ్ స్టేషన్ సమీపంలో నివసిస్తున్న మంచికట్టి రామ్ చందర్ అనారోగ్యంతో గత నెల రోజులు నుండి జిల్లా కేంద్రంలోనీ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేయించుకుంటున్నారు.ఈయనకు ఐదుగురు కూతుర్లు.నాలుగవ కూతురు పెళ్లి సామాను బట్టలు ఈ ఇంట్లోనే ఉండటంతో దొంగలు బీరువా పగలగొట్టి దోచుకెళ్లారని,బాధితురాలు ప్రమీల మాట్లాడుతూ..తన భర్త అనారోగ్య కారణంతో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చికిత్స అందిస్తున్నామని ఫిబ్రవరి 10వ తేదీ డ్వాక్రా గ్రూప్ పైసలు కట్టడానికి ధర్పల్లికి వచ్చి కట్టినామని అప్పుడు ఇల్లుకు తాళం వేసి వెళ్ళాం అన్నారు.గత 20 రోజుల నుండి ఇంట్లో ఎవరు లేకపోవడంతో తాళం వేసిన ఇండ్లను గుర్తించిన దొంగలు దొంగతనంకు పాల్పడ్డారని అన్నారు.పక్కింటి వాళ్ళు ఇచ్చిన సమాచారంతో మా ఇంటికి ఈ రోజు వచ్చి చూడగా అన్ని తలుపులు తెరిచి ఉండగా లబోది మంటూన్నారు శుక్రవారం దేవి విగ్రహం 12 మాసాలు బంగారం దేవి హుండీ లో వేసిన సుమారు 15 వేల రూపాయలు ఎత్తుకు వెళ్లారు.ఇంట్లో ఉన్న బట్టలు పెళ్ళి సామాను వంట పాత్రలు అన్ని దోచుకు వెళ్లారు.ఇల్లంతా చిందర వందరగా చేసి కుకింగ్ స్టవ్ మీద పేపర్లు వేసి నిప్పు పెట్టారని ఇంట్లో కరెంటు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని బాధితురాలు తెలిపింది.ఈ విషయమై ధర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు.పక్కింటి వారు ఇచ్చిన సమాచారం మేరకు సమాచారం అందుకొని మంచికంటి రామచందర్,భార్య ప్రమీల ఐదుగురు కూతుర్లు వచ్చి చూశారు.



# సినీ నటుడు విజయ్ దేవరకొండ రష్మిక వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న గాడిపల్లి అనూప్



గజ్వేల్, 04 మార్చి 2026 : నేటి శుభోదయ: సినీ నటుడు విజయ్ దేవరకొండ రష్మిక వివాహ విందు వేడుకలు హైదరాబాద్ లోని ప్రైవేట్ హోటల్లో అత్యంత వైభవంగా జరిగిన వేడుకల్లో సినీ ప్రముఖులతో పాటు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారిని ఆశీర్వదించారు అందులో భాగంగా గజ్వేల్ కు చెందిన పద్మశాలి సంఘం యువ నాయకుడు సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు గాడిపల్లి అనూప్ విజయ్ దేవరకొండ రష్మిక దంపతులకు పుష్పగుచ్చం అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు, వారితో పాటు గజ్వేల్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోబో సలహాలు.. మంచివే!

**దేశంలో వేగంగా పెరుగుతున్న రోబో అడ్వైజర్లు**

**ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ మొత్తం ఆటోమేటిక్‌గానే...**

**తక్కువ వ్యయాలతో సలహా, నిర్వహణ సేవలు యాప్‌లతో ఈజీ కావటంతో ఆకర్షితులవుతున్న యువత**

**తొలిసారిగా ఇన్వెస్ట్ చేసే వారు, బిజీగా ఉండే ప్రొఫెషనల్స్‌కి బెటర్**

మీరుఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారా? సలహాదారులను ఆశ్రయిస్తున్నారా? వారికి చెల్లించాల్సిన ఫీజు ఎక్కువగా ఉందని ఆలోచిస్తున్నారా? సలహాదారులు ఎందుకులే... అనుకుంటూ మీకు తోచినట్లు ఇన్వెస్ట్‌మెంట్లు చేసి చేతులు కాల్చుకుంటున్నారా? పోనీ సలహాదారులు చెప్పినట్లే చేసినా కూడా వారి ఫీజులు పోను పెద్దగా రిటర్న్లు రావటం లేదా? 'నేను పెట్టేది తక్కువ మొత్తమే కదా! ఆర్థిక సలహాదారులు ఎందుకులే' అని అనుకుంటున్నారా? ఇలాంటి వాటన్నిటికీ సమాధానమే కొత్తతరం రోబో అడ్వైజర్లు. చౌకగా పోర్టుఫోలియోలను నిర్వహించుకోవటమే కాదు... ఆకర్షణీయమైన లాభాలూ సొంత చేసుకోవచ్చు. ఈ తరం ఎక్కువగా ఆసక్తి చూపుతున్న రోబో అడ్వైజర్ల గురించి సమగ్రంగా చెప్పేదే ఈ 'వెల్త్ స్టోరీ'... దశాబ్దాలుగా ఇన్వెస్టింగ్ చేయడమంటే ఆర్థిక సలహాదారును కలవడమే కాదు. చాంతాడంత ఫారాలూ నింపాల్సి వచ్చేది. అడ్వైజరీ ఫీజులు ఎక్కువే. దీంతో ఇదంతా చాలా పెద్ద వ్యవహారంగా ఉంటూ వస్తోంది. కానీ ఇప్పుడు కొత్త టెక్నాలజీలు రోబో అడ్వైజర్లను తెచ్చాయి. వీటి సాయంతో అత్యంత చౌకగా పోర్ట్‌ఫోలియోలను నిర్మించుకోవటమే కాదు. నిర్వహణ పనులు కూడా అవే చేసిపెడుతున్నాయి.



## ఎవరీ రోబో అడ్వైజర్లు..

రోబో అడ్వైజర్లంటే మరెవరో కారు..(కావు). అల్గోరిథమ్‌లను ఉపయోగించి పోర్ట్‌ఫోలియోలను రూపొందించడంతో పాటు నిర్వహణ సేవలూ అందించే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారాలు. పోర్ట్ ఫోలియో నిర్వహణకు సంబంధించి ఇవి ప్రధానంగా ఇన్వెస్టర్ రిస్కు సామర్థ్యాలను తెలుసుకునేందుకు కొన్ని ప్రశ్నలు వేస్తాయి. వాటి సమాధానాలను బట్టి ఏ సాధనానికి ఎంత కేటాయించాలనేది వివిధ మోడల్స్‌ని బట్టి సూచిస్తాయి. అలాగే పెట్టుబడి వ్యయాలు తక్కువగా ఉండే సాధనాలను ఎంపిక చేస్తాయి. ఆటోమేటిక్‌గా రీబ్యాలెన్స్ చేస్తాయి.

అంతర్జాతీయంగా చూస్తే... బెటర్‌మెంట్, వెల్త్‌ఫ్రంట్, ఫిడిలిటీ గో, సోఫైలాంటి ప్లాట్‌ఫామ్‌లు ఈ విధానాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాయి. ఈ మోడల్‌లో తమ ఆదాయం, లక్ష్యాలు, రిస్కు సామర్థ్యాల్లాంటి ప్రశ్నలకు ఇన్వెస్టర్లు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా ఈ రోబో వ్యవస్థ ఒక డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోను సిఫార్సు చేస్తుంది. ఈ ప్రక్రియలో మనిషి జోక్యం చాలా తక్కువ. అంతా సిస్టం చూసుకుంటుంది. అందుకే ఖర్చు తక్కువగా ఉంటుంది.

## అసలెలా పని చేస్తాయి..

ఈ రోబో అడ్వైజర్లు ముందుగా రిస్క్ ప్రొఫైలింగ్ చేస్తాయి. ఈ దశలో మీరు ఎంతకాలం ఇన్వెస్ట్ చేయదల్చుకుంటున్నారు? ఒకవేళ మార్కెట్ గానీ 10 శాతం పడితే మీరెలా స్పందిస్తారు? మీ ఆదాయం ఎంత మేర స్థిరంగా ఉంటుంది? వంటి ప్రశ్నలు వేస్తాయి. మీరిచ్చే సమాధానాలను బట్టి మీ రిస్కు సామర్థ్యాన్ని అంచనా వేస్తాయి. మీరు ఎక్కువగా రిస్కు తీసుకోవడానికి ఇష్టపడతారా? లేక ఒక మోస్తరుగా తీసుకోగలరా? లేక రిస్న?కకు దూరంగా ఉంటారా? అనేది అర్థం చేసుకుంటాయి.

## పోర్ట్‌ఫోలియో నిర్మాణం ఇలా...

మీరు ఓకే చేశాక... రెండో దశలో అల్గోరిథం మీ రిస్కు సామర్థ్యాలకు అనుగుణంగా ఈక్విటీ, డెట్, కొన్ని సందర్భాల్లో బంగారం లేదా అంతర్జాతీయ అసెట్స్‌లాంటి సాధనాలకు ఎంతెంత కేటాయించవచ్చనేది నిర్ణయిస్తుంది. ఆ తర్వాత ఒకవేళ ఈక్విటీ మార్కెట్లు పెరిగి, మీరు నిర్దేశించిన స్థాయికన్నా కేటాయింపులు పెరిగిపోతే, సిస్టం ఆటోమేటిక్‌గా రీబ్యాలెన్స్ చేస్తుంది. చాలా మటుకు ప్లాట్‌ఫామ్‌లు మీ లక్ష్యాలను ట్రాక్ చేసే విధంగా పని చేస్తాయి. రిటైర్మెంట్, పిల్లల చదువులు, ఇంటి కొనుగోలు ఇలాంటి లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడిని నిర్వహిస్తాయి. తద్వారా ఆర్థిక విషయాల్లో స్పష్టతనిచ్చేందుకు ప్రయత్నిస్తాయి.

## కొత్త వారికి లాభాలెన్నో..

తక్కువ వ్యయాలు: సంప్రదాయ అడ్వైజరీ సర?వసులందించే సంస్థలు ఏటా 1-- 2 శాతం చార్జీలు లేదా లావాదేవీలకింత కమీషన్ చొప్పున వసూలు చేస్తుంటాయి. అంతా ఆటోమేటెడ్‌గానే ఉంటుంది కాబట్టి రోబో--అడ్వైజర్ల ఫీజులు చాలా తక్కువ ఉంటాయి. ఇలా ఫీజులు తక్కువగా ఉండటం వల్ల దీర్ఘకాలంలో మరింత ఎక్కువగా రాబడులు వచ్చే అవకాశం ఉంటుంది.

క్రమశిక్షణ: సాధారణంగా ఇన్వెస్ట్ చేసేటప్పుడు భావోద్వేగాలు మనల్ని ప్రభావితం చేస్తుంటాయి. భయం వల్ల కావచ్చు లేదా అత్యాశ వల్ల కావచ్చు, రిటైల్ ఇన్వెస్టర్లు సర్వసాధారణంగా ఎక్కువ రేటులో కొని, తక్కువ రేటుకు అమ్మేస్తుంటారు. ఆటోమేటెడ్ సిస్టంలలో ఇలాంటి భావోద్వేగాలు ఉండవు. వాటి తాలూకా తప్పిదాలూ ఉండవు. డేటా ఆధారిత అలోకేషన్ నిబంధనలను ఇవి పాటిస్తాయి. తద్వారా తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైనా ఇన్వెస్టర్ల పెట్టుబడులు కొనసాగేలా చూస్తాయి.

సరళత్వం: రోబో అడ్వైజర్లు దన్నుగా ఉంటే డజన్ల కొద్దీ మ్యూచువల్ ఫండ్లను విశ్లేంచుకోవాల్సిన పనిగానీ... ప్రతి రోజూ మార్కెట్ న్యూస్‌ని ట్రాక్ చేస్తూ ఉండటం గానీ చేయనక్కర్లేదు. డైవర్సిఫికేషన్ రీబ్యాలెన్సింగ్ అంతా కూడా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామే చూసుకుంటుంది.

అందుబాటు స్థాయిలో: సాధారణంగా చాలా తక్కువ మొత్తాలతో కూడా పెట్టుబడిని ప్రారంభించవచ్చు. సంపాదన అప్పుడప్పుడే మొదలుపెట్టినవారికి ఇది ఎంతో అనుకూల అంశంగా ఉంటుంది.

మన దగ్గర ఇలాంటి సాధనాలున్నాయా?

భారత్‌లోను ఇప్పుడిప్పుడే ఇలాంటి సర?వసులు అందుబాటులోకి వస్తున్నాయి. జెరోధా, గ్రో లాంటి డిస్కౌంట్ బ్రోకరేజీలు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లు.. లక్ష్యాల ఆధారిత ఇన్వెస్టింగ్ సాధనాలు, ఇన్వెస్టర్ల అవసరాలకు తగ్గట్లుగా తీర్చిదిద్దిన పోర్ట్‌పోలియోలను అందిస్తున్నాయి. కొన్ని ప్లాట్‌ఫాంలు మోడల్ పోర్ట్‌ఫోలియోలను రూపొందిస్తున్నాయి. అర్థయంత్ర, కువేర, ఇండ్‌మనీ, స్మాల్‌కేస్, ఫండ్స్ ఇండియా లాంటివి వివిధ ప్రొఫైల్స్‌కి తగ్గట్లుగా సర?వసులు ఇస్తున్నాయి. ప్రస్తుతం దేశీయంగా సుమారు 140 రోబో--అడ్వైజరీ స్టార్టప్స్ ఉన్నట్లు అంచనా. కాకపోతే ఇంకా దేశీయంగా పూర్తి స్థాయిలో అమెరికా మాదిరి ఆటోమేట్ చేసిన ఈటీఎఫ్ ఆధారిత రోబో ప్లాట్‌ఫాంలు అందుబాటులో లేవు. హైబ్రిడ్ మోడల్స్ మాత్రం వస్తున్నాయి. ఇవి లక్ష్యాల ఆధారిత మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్, పెట్టుబడులకు ముందు డిజిటల్‌గా రిస్క్ ప్రొఫైలింగ్ చేయడం, ఆటోమేటిక్‌గా సిప్‌లను సరి చేయడంలాంటివి చేస్తున్నాయి. దేశీయంగా ఫిన్‌టెక్ వినియోగం, సిప్ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, రాబోయే రోజుల్లో రోబో--అడ్వైజరీ సర?వసులు మరింత విస్తరిస్తాయనేది సుస్పష్టం.

## ఇవి ఎవరికి అనువంటే...

**తొలిసారిగా ఇన్వెస్ట్ చేస్తున్నవారికి**

**బిజీగా ఉండే ప్రొఫెషనల్స్‌కి**

**మార్కెట్‌పై పరిమిత స్థాయి పరిజ్ఞానం ఉన్న వారికి**

**దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవాలనుకునేవారికి**

**అయితే, అత్యంత సంపన్న వర్గాల వారికి, సంక్లిష్టమైన విధంగా పన్నులు కట్టాల్సిన వారికి మాత్రం వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మనుషులు అందించే అడ్వైజరీ సర?వసులే అవసరం కావచ్చు.**

## ఇప్పుడిదే ట్రెండు..

యువ ఇన్వెస్టర్లు ఇప్పుడు పేపర్ వర్క్, సేల్స్‌మెన్ బాదరబందీని కాకుండా సింపుల్‌గా ఉండే యాప్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. రోబో--అడ్వైజర్లు సరిగ్గా ఇందుకు సరిపోతాయి. సాధారణంగా చాలా మటుకు ఇండియన్స్ పెట్టుబడి అంటే అదేదో బ్రహ్మపదార్థమనే భావనతో ఇన్వెస్టింగ్‌ని వాయిదా వేస్తుంటారు. రోబో అడ్వైజరీ సాధనాలు ఇలాంటి అపోహలను పోగొట్టి.. పెట్టుబడి పెట్టడాన్ని చాలా సులభతరం చేస్తున్నాయి.

## గుర్తుంచుకోవాల్సిన విషయాలు..

పెట్టుబడులు పెట్టడం మీకు కొత్తయినా, ఎలా మొదలెట్టాలో తెలియకపోయినా, రిస్క్ ప్రొఫైలింగ్ టూల్‌తో మొదలుపెట్టండి. వైవిధ్యమైన, తక్కువ ఖర్చులు ఉండే ప్రోడక్టులను ఎంచుకోండి. స్వల్పకాలిక గందరగోళం ప్రభావంలో పడకుండా దీర్ఘకాలిక లక్ష్యాలపై ఫోకస్ చేయండి. ముఖ్యంగా రోబో--అడ్వైజర్లంటే మ్యాజిక్ చేసేసి, సంపదను సృష్టించే సాధనాలేమీ కాదు. క్రమశిక్షణతో, తక్కువ ఖర్చుతో ఇన్వెస్ట్ చేసేందుకు ఉపయోగపడే శక్తివంతమైన సాధనాలుగా మాత్రం చూడొచ్చు. అడ్వైజర్లతో గంటల తరబడి, రోజుల తరబడి చర్చిస్తూ కూర్చోడం కన్నా సింప్లిసిటీని కోరుకునే బిగినర్స్.. మార్కెట్లలోకి తొలి అడుగు వేసేందుకు ఇది స్మార్ట్ మార్గంగా ఉపయోగపడొచ్చు.

# నమో డ్రోన్ దీదీ స్కీమ్ గురించి తెలుసా?

**మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్ల పంపిణీతో సేద్యానికి టెక్నాలజీ దన్ను**

**వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలకు, జీవనోపాధి మెరుగుదలకు దోహదం**

గత రెండు దశాబ్దాల్లో డ్రోన్ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా ఒక శక్తిమంతమైన సాధనంగా ఎదిగింది. మన దేశం కూడా ఈ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తోంది. వ్యవసాయం, పాలన, అభివృద్ధి రంగాల్లో డ్రోన్ల వినియోగాన్ని వేగంగా విస్తరిస్తోంది. తొలుత ప్రయోగాత్మకంగా డ్రోన్ల వాడకం చిన్నగా ప్రారంభమైనా ఇప్పుడు ప్రభుత్వ సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణ, వ్యవసాయం, జాతీయ భద్రత వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే స్థాయికి చేరుకుంది. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం కింద 1,094 డ్రోన్‌లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను, జీవనోపాధిని మెరుగుపరుస్తోంది. న్యూఢిల్లీలో ఏఐ సమ్మిట్ జరుగుతున్న సందర్భంగా డ్రోన్ల హవాపై ఫోకస్... మన దేశంలో ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంతో పాటు భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల తనిఖీ, విపత్తు నిర్వహణ, రైల్వే, హైవేల పర్యవేక్షణ వంటి పనుల కోసం డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, శిక్షణ సంస్థలు, అంకుర సంస్థలు, పరిశోధన సంస్థలు, ధ్రువీకృత పైలట్‌ల కృషితో డ్రోన్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలకు లోబడి నానాటికీ విస్తరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి 2026 నాటికి దేశంలో 38,500కు పైగా నమోదిత డ్రోన్‌లు(యూఐఎన్) వాడుకలో ఉన్నాయి. 39,890 డీజీసీఏ--ధ్రువీకృత పైలట్లు సేవలందిస్తున్నారు. 244 శిక్షణా సంస్థలు డ్రోన్ సంబంధిత నైపుణ్యాలను అందిస్తున్నాయి. స్వమిత్వ పథకం కింద డ్రోన్‌లను ఉపయోగించి 3.28 లక్షల గ్రామాలను సర్వే చేశారు. 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను రూపొందించారు. సరళీకృత విధాన నిర్ణయాలు డ్రోన్ వ్యవస్థ విస్తరణకు దోహదపడుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్ల ఈ రంగం ఇంతగా అభివృద్ధి చెందింది. సరళీకృతమైన డ్రోన్ నియమాలు, 'డిజిటల్ స్కై' సింగిల్ విండో ప్లాట్‌ఫారమ్, తయారీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలు, లక్షిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, డ్రోన్ వినియోగాన్ని సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చాయి. ప్రభుత్వ పథకాల్లో డ్రోన్‌లను చేర్చడం వల్ల పనులు మరింత వేగంగా, పారదర్శకగా జరుగుతున్నాయి.




## నమో డ్రోన్ దీదీ సేవలు

నవంబర్ 2023లో ప్రారంభించిన 'నమో డ్రోన్ దీదీ' కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మద్దతుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు(ఎస్‌హెచ్‌జీ) డ్రోన్లను అందించడం ఈ పథకం లక్ష్యం. వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పంట ఉత్పాదకతను పెంచడం, పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యాలు. డ్రోన్ దీదీ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ప్రముఖ ఎరువుల కంపెనీల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు 1,094 డ్రోన్లు పంపిణీ అయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో నమో డ్రోన్ దీదీ పథకం కింద అందించినవి 500కు పైగా డ్రోన్లు ఉన్నాయి. నమో డ్రోన్ దీదీ పథకం శ్రమతో కూడిన పాత పిచికారీ పద్ధతులకు స్వస్తి చెప్పి.. కచ్చితమైన ఫలితాలు సాధించే కృషి దిశగా వ్యవసాయంలో గణనీయమైన మార్పునకు శ్రీకారం చుట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌కు చెందిన ఒక డ్రోన్ దీదీ మాట్లాడుతూ డ్రోన్ శిక్షణ తనను శక్తివంతం చేసిందన్నారు. స్వయం సహాయక సంఘం తరపున నానో ఎరువులు, పురుగు మందుల పిచికారీ సేవలను అందిస్తూ ఆదాయం పొందుతున్నానని వివరించారు.

## డ్రోన్ల నిబంధనలు మీకు తెలుసా?

దేశంలో డ్రోన్ల వినియోగం వేగవంతంగా విస్తరిస్తోంది. డ్రోన్ల తయారీ, వినియోగాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర విధానపరమైన, ఆర్థిక చట్రాన్ని ఏర్పాటు చేసింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, నిబంధనల అమలును సులభతరం చేయడానికి, స్వదేశీ డ్రోన్ల ఉత్పత్తిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంది. డ్రోన్ రూల్స్ 2021ను 2022, 2023లలో సవరించారు. ఈ సవరణలు మన దేశ డ్రోన్ వ్యవస్థను సరళీకరించాయి. నియంత్రణ విధానాలు సులభతరమయ్యాయి. ఫారమ్‌ల సంఖ్యను 25 నుంచి 5కి తగ్గించారు. అనుమతుల అవసరాలను 72 నుంచి కేవలం 4కు తగ్గించారు. ఫీజుల హేతుబద్ధీకరణ జరిగింది. డ్రోన్ పరిమాణంతో సంబంధం లేకుండా ఫీజుల నిర్ణయం జరిగింది. పౌర డ్రోన్ కార్యకలాపాల్లో 500 కేజీల బరువు వరకు ఉన్న డ్రోన్ల వాడకానికి అనుమతి లభించటంతో వాణిజ్య, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగం పెరిగింది. గగనతలంలో దాదాపు 90%ను గ్రీన్ జోన్‌గా ప్రకటించారు. 400 అడుగుల ఎత్తు వరకు డ్రోన్లను ప్రభుత్వం అనుమతిస్తున్నది. 'సాంప్రదాయ పైలట్ లైసెన్స్‌కు బదులుగా డీజీసీఏ జారీ చేసే 'రిమోట్ పైలట్ సర్టిఫికేట్'ను ప్రవేశపెట్టారు. పాస్‌పోర్ట్ అవసరం లేదు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఐడీ, అడ్రస్ ప్రూఫ్ ఉంటే డ్రోన్లను నడపడానికి సరిపోతుంది. మొత్తంగా ఈ సంస్కరణలు డ్రోన్ రంగంలోకి ప్రవేశించాలనుకునే వారికి గల అడ్డంకులను గణనీయంగా తగ్గించాయి. డ్రోన్ సేవల అందుబాటును గ్రామాల్లో పెంచడానికి దోహదపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. డ్రోన్లు, డ్రోన్ విడిభాగాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించటానికి పీఎల్ఐ పథకానికి కేంద్రం రూ.120 కోట్లు కేటాయించింది. అంకుర సంస్థలు, ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, దేశీయ డ్రోన్ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ పథకం వీలు కల్పిస్తోంది. సెప్టెంబర్ 2025లో డ్రోన్లపై జీఎస్టీని ఏకరీతిగా 5 శాతానికి తగ్గించారు. అంతకుముందు 18%, 28% పన్ను రేట్లు ఉండేవి. డ్రోన్ రిజిస్ట్రేషన్, రిమోట్ పైలట్ సర్టిఫికేషన్, టైప్ సర్టిఫికేషన్, ఆర్టీపీఓ అధికారాల వంటి నియంత్రణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్ నుంచి ఈజీసీఏకి మార్చారు. విమాన ప్రణాళిక, ఎయిర్‌స్పేస్ మ్యాప్ వంటి కార్యాచరణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానితమై కొనసాగుతున్నాయి. మన దేశంలో డ్రోన్ వ్యవస్థ పైలట్ ప్రాజెక్టుల స్థాయి నుంచి ఆవిష్కరణ--ఆధారిత ప్రధాన స్రవంతి రంగంగా ఎదిగింది. మహిళా సాధికారత, గ్రామీణ సదుపాయాలు, దేశీయ తయారీకి మద్దతు ఇచ్చే కార్యక్రమాలతో ప్రభుత్వం సాంకేతిక ఆవిష్కరణలను, విస్తృత డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. డ్రోన్లు ఇప్పుడు వ్యవసాయం, భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తు అంచనా, పౌర సేవల పంపిణీ వంటి కీలక రంగాలలో భాగమయ్యాయి.

## పంట నష్టాల సేకరణ సులువు

దేశంలో అనేక రంగాల్లో డ్రోన్లు వివిధ రంగాలలో సామాజిక--ఆర్థిక అభివృద్ధి ఫలితాలను అందిస్తున్నాయి. వ్యవసాయంలో వీటి వినియోగం మహిళా రైతులకు సాధికారత కల్పించడమే కాకుండా పంట నష్టాల అంచనా పనులను మెరుగుపరిచింది. మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళికలో ఇవి చురుకైన పర్యవేక్షణ, మెరుగైన వనరుల నిర్వహణకు వీలు కల్పించాయి.

## భూ వివాదాల పరిష్కారానికి డ్రోన్లు

సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రువైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్(స్వమిత్వ) పథకంలో డ్రోన్ సాంకేతికత ప్రధాన భూమిక పోషిస్తోంది. ఈ పథకాన్ని ఏప్రిల్ 2020లో ప్రారంభించారు. దీన్ని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా అమలు చేస్తున్నాయి. భూ వివాదాలను పరిష్కరించడానికి, బ్యాంకు రుణాలు పొందడాన్ని సులభతరం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్ ఆధారిత మ్యాపింగ్ చేపట్టారు. డిసెంబర్ 2025 నాటికి 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులు సిద్ధమయ్యాయి.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్ హెచ్ఏఐ) అన్ని హైవే ప్రాజెక్టుల కోసం ప్రతి నెలా డ్రోన్--వీడియో రికార్డింగ్‌లను తప్పనిసరి చేసింది. విపత్తు నిర్వహణ, అత్యవసర సేవలకు కూడా డ్రోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. రైల్వే ట్రాక్‌లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, నిర్వహణ కోసం రైల్వే మంత్రిత్వ శాఖ యూఏవీలు/డ్రోన్లను ఉపయోగిస్తోంది. అదేవిధంగా, దేశ రక్షణలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620